



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 35 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 11 అక్టోబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## ఇండియా కూటమికి బీటలు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**
హర్యానా సర్వేలన్నీ కాంగ్రెస్‌కే గెలుపు అవకాశాలు అని రిపోర్టులు ఇవ్వడంతో ఆ పార్టీ ఎక్కడలేని ఆశలు పెట్టుకుంది. ఫలితాల రోజు కూడా మొదట్లో **మిగతా 2లో..**

## మోడీ దసరా కానుక



**ఏపీకి రూ. 7211 కోట్లు, తెలంగాణకు రూ.3745 కోట్లు..!**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**
తెలుగు రాష్ట్రాలకు ప్రధాని మోడీ దసరా కానుక ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతో **మిగతా 2లో..**

## వెంటనే ఏపీకి వెళ్లిపోండి

**11 మంది తెలంగాణ ఐఏఎస్, ఐపీఎస్ లకు కేంద్రం ఆదేశం..!**

INDIAN ADMINISTRATIVE SERVICES | INDIAN POLICE SERVICES

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
గతంలో ఏపీ విభజన సందర్భంగా అఖిల భారత సర్వీసు అధికారులను వారి స్థానికత, ఇతర అంశాల ఆధారంగా **మిగతా 2లో..**



## వేచి చూస్తున్న వైసీపీ..

# వేగలేకున్న నాయకులు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పార్టీలు మారేవారు మారుతున్నారు. ఉండే వారు ఉంటున్నారు. మరికొందరు ఏకంగా రాజకీయాలకే దూర మవుతున్నారు. వెరసి వైసీపీ నాయకులు.. తర్జన భర్జనలో పడుతున్నారు. పోతున్నవారిని ఆపే వారు లేరు. పోనీ.. ఎవరైనా కొత్తగా వస్తున్నారా? అంటే.. అది కూడా కనిపించడం లేదు. ఇప్పటికే కీలక నాయకులు వెళ్లిపోయారు. ఇక, నాయకులు పోయినా.. క్షేత్రస్థాయిలో కేడర్ బలంగా ఉందన్న ధీమా ఉందని అనుకుంటే.. అది కూడా ఇప్పుడు కదలబారి పోతోంది. రతన్ టాటా ఎక్కడికక్కడ మునిసిపాలిటీలు కూటమి పరం అవుతున్నాయి. నాయకులు జెండాలు మార్చేస్తున్నారు. తాజాగా కీలకమైన కమలాపురం మునిసిపాలిటీ కూడా కూటమి పరమైపోయింది. ఈ పరిణామాలను చూస్తుంటే.. ఏ పార్టీ అయినా.. క్షేత్రస్థాయి పరిస్థితులను సరిదిద్దుకునేందుకు ప్రయత్నిస్తుంది. వెంటనే కార్యాచరణను **మిగతా 2లో..**




## సొంతకాళ్లపై

# నిలబడాలి

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సీఎం చంద్రబాబు ఏదైనా ఒక కామెంట్ చేశారంటే.. చాలా అర్థం ఉంటుంది. అసలు మీడియాతోనే మాట్లాడని మాజీ సీఎం జగన్ కంటే.. చంద్రబాబు వంద రెట్లు బెటర్. అయితే.. ఆయన తన మనసులోని మాటలను ఎక్కడా దాచుకోరు. చెప్పేస్తారు. కొన్ని కొన్నినేరుగా చెబితే.. మరికొన్నింటిని నర్మగర్భంగా కుండబద్దలు కొడతారు. అదే చంద్రబాబు వెరైటీ. తాజాగా కూడా చంద్రబాబు ఇలానే వ్యాఖ్యానించారు. కేంద్రం నుంచి నిధులు వచ్చే విషయంపై స్పందించారు. రతన్ టాటా ఈ సందర్భంగా చంద్రబాబు స్థానంలోమరెవరైనా ఉండి ఉంటే.. అసలు ఈ విషయాన్ని ప్రస్తావించేవారు కాదు. కానీ, చంద్రబాబు పైన చెప్పుకొన్నట్టుగా.. ఉన్నదిఉన్నట్టు చెప్పేశారు. కానీ, ఇక్కడే ఆయన ట్విస్టు ఇచ్చారు. ఎవరు ఎంత సాయం చేసినా.. మన కాళ్లపై మనం నిలదొక్కుకోవాలి అని చెప్పుకొచ్చారు. అంటే.. దీని వెనుక ముందు ఉన్న అర్థం.. కేంద్రంనుంచి అందే సాయం స్వల్పమేనని చెప్పకనే చెప్పుకొచ్చారు. గతంలో మాదిరిగా ఎదురు దాడి చేయకుండా ఆయన చాలా వ్యూహాత్మకంగా వ్యాఖ్యానించారు. గతంలో ప్రత్యేక హెూదా విషయంపై మాత్రంముందు వద్దని.. తర్వాత కావాలని యాగీ చేసిన విషయం తెలిసిందే. ఇది ప్రత్యర్థులకు అస్త్రాలు అందించేలా చేసింది. కానీ, ఇప్పుడు మాత్రం చాలా నిర్మాణాత్మ కంగా కేంద్రం తప్పులను కూడా సరిపుచ్చేలా మాట్లాడారు. వాస్తవానికి కేంద్రంలో పొత్తు పెట్టుకున్న నేపథ్యంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు వస్తాయని చంద్రబాబు ఆశించారు. కానీ, ఇప్పుడున్న పరిస్థితిలో కేంద్రం నుంచి ఆశించిన మేరకు వచ్చే **మిగతా 2లో..**

## ఎల్లో మీడియా

# ఎల్లో బుక్?




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
నారా లోకేష్ రెడ్ బుక్ ని మొదట పరిచయం చేశారు. తాము అధికారంలోకి వస్తే రెడ్ బుక్ లో రాసుకున్న పేర్లలో తప్పులు చేసిన వారిని శిక్షిస్తామని చెప్పారు. అనుకున్నట్లుగా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రెడ్ బుక్ రాజ్యం నడుస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది. టీడీపీ రెడ్ బుక్ కి బదులుగా తాము గుడ్ బుక్ ని తీసుకుని వస్తామని కూటమి ప్రభుత్వంలో మంచిగా పనిచేసిన వారికి తమ ప్రభుత్వం రాగానే మంచిగా చూసుకుంటూ కీలక బాధ్యతలు ఇస్తామని వైసీపీ అధినేత తాజాగా చెప్పారు. రతన్ టాటా ఈ మధ్యలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి డిక్లరేషన్ పేరుతో మరో బుక్ తెచ్చారు. అది సనాతన ధర్మ పరిరక్షణ కోసం అని చెప్పారు. ఇలా ఎవరి బుక్ వారికి ఉంటే ఎల్లో మీడియా మరో బుక్ తీస్తోంది. అదే ఎల్లో బుక్. టీడీపీకి అనుకూలంగా ఉండే ఎల్లో మీడియా ఎల్లో బుక్ లో ఎవరు పేర్లు ఉంటాయి అంటే ఠక్కున చెప్పేది సులువుగా వైసీపీ వారివే అని. కానీ ఆలా ఏమీ కాదు, వైసీపీ వారిని ఎల్లో బుక్ టార్గెట్ చేయడం లేదు. టీడీపీ వారినే ఎల్లో బుక్కులోకి **మిగతా 2లో..**

# బియ్యమో... రామచంద్రా!

**అందరికీ అందని ముద్దగా పెట్రేగుతున్న బియ్యం ధర**

**గొడౌన్లలో నిల్వలను బహిరంగ మార్కెట్ కు తరలించాలి: పౌరసంక్షేమ సంఘం**



**కాకినాడ సిటీ విశ్వం వాయిస్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల అనంతరం 26కిలోల బియ్యం బస్తా రూ.1,450నుండి రూ.1,600 కు పెరగడం సోనా మసూరి హెచ్ ఎం టి బిపిటి వంటి సన్నరకాల ధరలు రూ.60నుండి రూ.70 వరకు పెరగడం వలన అందరికీ అందని ముద్దగా భారతీయ ఆహారానికి రెక్కలు వస్తున్నాయని పౌర సంక్షేమ సంఘం పేర్కొం ది. నిత్యావసరాలు వంటనూనె పప్పుల ధరలు అధికమై ఇంటి బడ్జెట్ రెట్టింపు కావడం తో గృహిణుల్లో ఆందోళ న వ్యక్తమవు తోందన్నా రు. జి ఎస్ టి సాకు గా పెరుగుతున్న ధరల దుస్థితి దారుణంగా వుందన్నారు. 10నుంచి 15శాతం పి డి ఎస్ ఆయిల్ రీసైక్లింగ్ బియ్యంకల్తీ యధావిధి గా వుందన్నారు. రెండు నెలల వ్యవధిలో అన్ని రకాల బియ్యం ధరలు **మిగతా 2లో..**


## కొండా సురేఖకు

# దెబ్బ మీద దెబ్బ

**అటు నాగ్... ఇటు కేటీఆర్ కోర్టు నోటీసులు**



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఎంతటి దుమారం రేపాయనేది తెలిసిన విషయమే. ఈ వ్యవహారంపై అటు సినిమా ఇండస్ట్రీ నుంచి, ఇటు పలువురు రాజకీయ ప్రముఖుల నుంచి కొండా సురేఖపై విమర్శల వర్షం కురిసింది. ఈ సమయంలో.. వ్యవహారం నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ ముందుకు చేరింది. అవును... నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి **మిగతా 2లో..**




# సచివాలయాల బాధ్యత ఎవరిది

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
వైసీపీ అపర సృష్టి అయిన సచివాలయ వ్యవస్థను ఏమి చేయాలి అన్నది ఆలోచించు కునేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వానికి నాలుగు నెలల సమయం పట్టింది. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగే మంత్రివర్గ సమావేశంలో ఏపీలోని సచివాలయాల విషయంలో కీలకమైన నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. ఏపీలో లక్షా పాతిక వేలమంది పనిచేసే సచివాలయాలు ఏకంగా పదిహేను వేల దాకా ఉన్నాయి. వీటిలో ఒక్కో దానిలో పది మంది దాకా సిబ్బంది పనిచేస్తున్నారు. అక్టోబర్ 2021 నాటికి, 15,004 గ్రామ, వార్డు సచివాలయాలు 2,54,832 వాలంటీర్లతో సేవలను ప్రారంభించించి. దాదాపు 3.2 కోట్ల మందికి సేవ చేయడానికి పెన్షన్‌లు, నెలవారీ **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

# ఇండియా కూటమికి బీటలు

ట్రెండింగ్ కాంగ్రెస్‌కు అనుకూలంగానే కొనసాగాయి. దాంతో కాంగ్రెస్ శ్రేణులంతా సంబరాల్లో మునిగిపోయారు. రౌండ్‌లు పెరుగుతున్న కొలదీ ఫలితాలు రివర్స్ అయ్యాయి. కంప్లీటుగా బీజేపీకి అనుకూలంగా వచ్చాయి. ఇక.. ఈ ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా ఖంగుతింది. ఫైనల్లీ హర్యానాలో అధికారం చేపట్టలేకపోయింది. బీజేపీనే హ్యాట్రిక్ విజయం సాధించింది. రతన్ టాటా ముందు నుంచి హర్యానాలో తామే గెలుస్తున్నామని నమ్మకం పెట్టుకున్న కాంగ్రెస్ ఫలితాలు చేదు మిగిల్చడంతో ఆ పార్టీ నేతలు ఏవేవో ఆరోపణలు కూడా చేశారు. ఫలితాలను సరిగా లెక్కించలేదని, ఈవీఎంలలో లోపాలు ఉన్నాయంటూ ఆరోపించారు. కానీ.. వాటిని ఎన్నికల సంఘం ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలని తేల్చిచెప్పింది. ఇప్పటికే హర్యానా ఫలితాలతో సతమతం అవుతున్న కాంగ్రెస్ పార్టీకి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మరో భారీ షాక్ తగిలింది. ఈ సారి మిత్రపక్షాల నుంచి ఆ సెగను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒక్కో ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీపై విమర్శలు చేయడం ప్రారంభించాయి. ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ అవకాశవాద ధోరణితో వ్యవహరిస్తున్నదని ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు ఆరోపిస్తున్నాయి. హర్యానాలో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నా మిత్రపక్షమైన ఆప్‌ను కాంగ్రెస్ దూరం పెట్టిందని, అదే జమ్ముకశ్మీర్‌లో బలం లేదని ప్రాంతీయ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో చేతులు కలిపిందని విమర్శలున్నాయి. హర్యానాలో ఆప్‌తో పొత్తు పెట్టుకుని కాంగ్రెస్ బరిలోకి దిగి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవని చెబుతున్నారు. అవకాశవాదంతోనే ఒంటరిగా బరిలోకి దిగి బొక్కాబోర్లా పడిందని మండిపడుతున్నాయి. ఇదిలా ఉంటే.. ఆప్ కూడా కాంగ్రెస్‌కు కటీఫ్ చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆప్‌తోపాటు సమాజ్‌వాదీ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీకి దూరం కానున్నట్లుగా తెలుస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేస్తామని ఇప్పటికే ఆప్ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రకటించారు. మరోవైపు.. యూపీ బైపోల్స్ కోసం సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికే ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా అక్కడ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పార్టీ ముందస్తుగానే అనౌన్స్ చేసింది. అయితే ఈ ప్రకటన వెనుక కాంగ్రెస్ పార్టీపై సమాజ్‌వాదీ పార్టీకి ఉన్న ఆగ్రహమేనని అర్థం అవుతోంది. హర్యానా ఎన్నికలకు ముందు కాంగ్రెస్, ఆప్ మధ్య పొత్తు కోసం చర్చలు కొనసాగాయి. సీట్ల సర్దుబాటులో కాంగ్రెస్ కాస్త పట్టుదలగా వ్యవహరించింది. దాంతో ఇరు పార్టీల మధ్య పొత్తు కుదరలేదు. హర్యానాలో పదేళ్లుగా బీజేపీ అధికారంలో ఉండడంతో ప్రభుత్వ వ్యతిరేకత, సాగు చట్టాలపై రైతుల ఆందోళన, రెజ్లర్ల ధర్నాలు, అగ్నివీర్‌పై నిరసనలు వెల్లువెత్తాయి. దాంతో అవి బీజేపీని ఓడిస్తాయని కాంగ్రెస్ గట్టి నమ్మింది. దాంతో ఆప్‌తో సీట్ల సర్దుబాటుకు వెనుకడుగు వేసిందని ఆ పార్టీ నేతలు చెప్పారు. ఇక మహారాష్ట్రలో ఈ ఏడాది చివరలో లేదంటే వచ్చే ఏడాది ప్రారంభంలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటివరకు మహారాష్ట్రంలోని శివసేన (యూబీటీ) కూడా ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉంది. కానీ.. మొదటి సారి ఆ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడింది. కాంగ్రెస్ పార్టీలోని అంతర్గ కుమ్ములాటల వల్లనే ఎన్నికల్లో ఓడిపోవాల్సి వస్తోందని అభిప్రాయపడ్డారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అలాగే జరిగిందని, ఇప్పుడు హర్యానాలోనూ కుమ్ములాటల వల్లే ఓడిపోవాల్సి వచ్చిందని ఆరోపించింది. ఓవర్ కాన్ఫిడెన్స్, అహంకారం వల్లే కాంగ్రెస్ ఓడిపోయినట్లు శివసేన తన అధికారిక పత్రిక సామ్నాలో పేర్కొంది. అటు.. తృణమూల్ కూడా కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయింది. కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ పార్టీలను తన అవసరాలకు మాత్రమే వాడుకుంటున్నదని, ఈ విషయాన్ని ప్రాంతీయ పార్టీలు గుర్తించాలని టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే ట్వీట్ చేయడం సంచలనానికి దారితీసింది. తాము గెలుస్తామని అనిపిస్తే మరో పార్టీకి అవకాశం ఇవ్వం అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ వైఖరి ఉందని పేర్కొన్నారు. ఆ చిన్నచూపే కాంగ్రెస్ పార్టీని ఓడించిందని చెప్పుకొచ్చారు.

# మోడీ దసరా కానుక

పాటు తెలుగు రాష్ట్రాలకు కూడా పన్నుల వాటాను విడుదల చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం ఏపీ, తెలంగాణ తమకు పన్నుల్లో రావాల్సిన వాటాను అందుకోబోతున్నాయి. అసలే నిధుల కొరతతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాలకు ఇది పండుగ వేళ కేంద్రం శుభవార్తగా భావిస్తున్నారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఏడాది పొడవునా వసూలయ్యే పన్నుల్లో రాష్ట్రాలకు కేంద్రం నిబంధనల ప్రకారం తమ వాటాను ఉంచుకుని మిగిలింది ఇవ్వాల్సి ఉంటుంది. వీటిని దశల వారీగా కేంద్రం విడుదల చేస్తుంటుంది. దీని ప్రకారం అన్ని రాష్ట్రాలకు కలిపి లక్షా 78 వేల కోట్లను విడుదల చేస్తోంది. ఇందులో ఏపీకి రూ.7221 కోట్లు పన్నుల వాటాగా ఇవాళ విడుదల చేశారు. అలాగే తెలంగాణకు రూ.3745 కోట్లను పన్నుల వాటాగా విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాల్సిన రూ.1,78,173 కోట్ల పన్ను పంపిణీని ఇవాళ విడుదల చేసిందని, ఇందులో అక్టోబరు, 2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా రూ.89,086.50 కోట్లు కూడా ఉన్నట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ తెలిపింది. రాబోయే పండుగల సీజన్ దృష్ట్యా, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి, వారి అభివృద్ధి/సంక్షేమ సంబంధిత వ్యయాలకు ఆర్థిక సహాయం చేయడానికి ముందస్తు వాయిదాలు విడుదల చేసినట్లు కేంద్రం తెలిపింది.ఖ

# వెంటనే ఏపీకి వెళ్లిపోండి

ఇరు రాష్ట్రాలకూ కేంద్రం కేటాయించింది. అయితే దీనికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వాల కోరిక మేరకు ఓ 11 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మాత్రం తెలంగాణకు వెళ్లారు. అప్పట్లో కేంద్రం ఉత్తర్వులకు భిన్నంగా వీరు తెలంగాణకు వెళ్లడంతో క్యాట్ తో పాటు కోర్టుల్లోనూ కేసులు నడుస్తున్నాయి. అదే సమయంలో కేంద్రం తాజాగా వీరిని ఏపీకి వెళ్లిపోవాలని తాజాగా ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ క్యాడర్ కు కేటాయించినా తెలంగాణ క్యాడర్ ఎంచుకుని వెళ్లిపోయిన 11 మంది ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు ఆ తర్వాత తమ సొంత కారణాలతో క్యాట్, కోర్టుల్ని ఆశ్రయించారు. తాము కోరుకున్న క్యాడర్ మాత్రమే ఇవ్వాలని వాదిస్తున్నారు. ఇందులో సీనియర్ ఐఏఎస్ అధికారులు కాటా ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, ఐపీఎస్ లు అంజనీ కుమార్, అభిషేక్ మహంతి, అభిలాష్ ఉన్నారు. వీరందరినీ తక్షణం ఏపీలో జాయిన్ అయ్యేలా చూడాలని డీవోపీటీ రెండు రాష్ట్రాల సీఎస్ లకు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యూష్ సిన్హా కమిటీ వీరందరినీ ఏపీ క్యాడర్ కు కేటాయించగా.. వీరంతా తెలంగాణ క్యాడర్ కు వెళ్లేందుకు ఆసక్తి చూపారు. కానీ కేంద్రం వారికి నో చెప్పింది. దీంతో వీరంతా క్యాట్, కోర్టుల్ని ఆశ్రయించారు. ఆ కేసులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. కానీ మరోసారి ఏపీలో ఏఐఎస్ అధికారుల కొరత కారణంగా వీరిని ఏపీకి కేటాయిస్తూ తాజా ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయినా కోర్టుల్లో కేసులు పెండింగ్ లో ఉండటంతో వీరి జాయినింగ్ పై ఉత్కంఠ నెలకొంది.

# వేగలేకున్న నాయకులు

కూడా ప్రారంభిస్తుంది. కానీ, వైసీపీలో మాత్రం అధినేత జగన్.. వేచి చూసే ధోరణిలోనే ఉన్నారు. గతంలో పాలన సమయంలోనూ నాయకులు విజృంభిస్తున్నారనే వార్తలు వచ్చినా.. ఆయన కదలలేదు. ఇదంతా విపక్షాలకుట్ర అంటూ తాడేపల్లికి పరిమితమయ్యారు. మంచి కోరుకున్న సోషల్ మీడియా జనా లపైనా కేసులు పెట్టి వేధించారు. చివరకు ఇప్పుడు మంచి చెప్పేవారు కూడా కనిపించడంలేదు. అంతే కాదు.. కూటమి సర్కారు తప్పులు చేస్తోందని తెలిసినా.. ఎవరూ నోరు విప్పడం లేదు. అలాంటప్పుడు వైసీపీ సోషల్ మీడియా అయినా.. యాక్టివ్‌గా ఉందా? అంటే అది కూడా లేదు. మరి ఈ పరిణామాలను ఎలా చూడాలి? ఏవిధంగా జగన్ అర్థం చేసుకోవాలనేది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ నాయకులు అవకాశం కోసం ఎదరు చూస్తున్నారన్నది మాత్రం వాస్త వం. అయితే.. ఈ విషయాన్ని గ్రహించడంలో జగన్ విఫలమయ్యారు. ఇప్పుడున్నది పార్టీని లైన్‌లో పెట్టు కోవడంకంటే.. ఉన్నవారిని కాపాడుకోవడం అనేది కీలక పరిణామం. మరి ఆదిశగా జగన్ అడుగులు వేస్తారో.. లేదా.. వేచి చూస్తారో.. చూడాలి. ఏదేమైనా ఇప్పటికేచేతులు కాలిపోయాయన్నది మాత్రం వాస్తవం అంటున్నారు పరిశీలకులు.

అనవసరం జగన్.. ఈ లొల్లి..!

ఉన్న సమస్యలు చాలవన్నట్టుగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ కొత్త విమర్శలను, కొత్త వివాదాలను భుజాలపై ఎత్తుకుంటున్నారు. దీనివల్ల ఆయన మరింతగా రాజకీయ వర్గాల నుంచి విమర్శలు ఎదుర్కొ నడంతోపాటు.. కీలక పార్టీల నేతలకు కూడా టార్గెట్ అవుతున్నారు. తాజాగా హరియాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు–ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు పోలుస్తూ.. ఈవీఎంలపై అనుమానం వ్యక్తం చేశారు. అయితే.. రాజకీయంగా జగన్ ఉద్దేశం ఏదైనా.. ఈ వ్యాఖ్యలు ఆయనకు నెగిటివ్ అయ్యాయి. రతన్ టాటా ప్రస్తుతం వైసీపీ పరిస్థితి సంక్లిష్టంగా ఉంది. ఎక్కడ ఏ చిన్న అవకాశం వచ్చినా.. పార్టీని, పార్టీ అధినేతను కూడా ఇతర పార్టీలు టార్గెట్ చేస్తున్నాయి. మరీముఖ్యంగా టీడీపీ అనేక రూపాల్లో వైసీపీని లక్ష్యంగా చేసుకుని దూకుడు ప్రదర్శిస్తోంది. మరోవైపు.. 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం కావడం.. లోక్‌సభలో 4 సీట్లకే పరిమితం కావడం వంటివి జగన్‌కు ఇబ్బందిగా మారింది. ఇంకోవైపు.. రాజ్యసభ సభ్యులు ఎప్పుడు ఎవరు ఉంటారో.. ఎవరు పోతారో తెలియని పరిస్థితి కూడా ఏర్పడింది. ఇలాంటి కీలక సమయంలో గతంమరిచిపోయి.. భవిష్యత్తుపై జగన్ దృష్టి పెట్టాల్సి ఉంది. ముఖ్యంగా కేంద్రంలోని బీజేపీ నాయకత్వానికి ఆయన చేరువ కావాల్సి కూడా ఉంది. లేకపోతే.. ఇప్పటికిప్పుడు కాకపోయినా.. రాబోయే రోజుల్లో అయినా కేంద్రంలోని బీజేపీ పెద్దలు జగన్‌ను టార్గెట్ చేస్తే అప్పుడు సమీకరణలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. ఇదే జరిగితే.. వైసీపీపైనా పెను ప్రభావం పడుతుందని పరిశీలకులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో ఈవీఎంలు, హరియాణాలో బీజేపీ విజయం, కాంగ్రెస్ ఓటమి వంటివాటిని ప్రస్తావించడం ద్వారా జగన్‌కుఏపీలో పెరిగే ఓటు బ్యాంకు అంటూ ఏమీ ఉండదు. పోనీ.. కాంగ్రెస్ పార్టీకి దన్నుగా నిలిస్తే.. అప్పుడేమైనా ప్రయోజనం ఉంటుందా? అంటే.. అది కూడా కష్టమనే అంటున్నారు. ఇలాంటి సమయంలో జగన్ ఆచి తూచి వ్యవహరించాలనేది మేధావుల సూచన. అలా కాకుండా..లేనిపోని విషయాలను భుజాన వేసుకుంటే అంతిమంగా నష్టపోయేది వైసీపీనేనని ఆయన గుర్తించాలి.

మోపిదేవి మీద జగన్ హాట్ కామెంట్స్

వైసీపీని వీడి టీడీపీలో చేరిన మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ మీద వైసీపీ అధినేత హాట్ కామెంట్స్ చేశారు. రేపల్లె నియోజకవర్గం వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రమణ అన్నకు న్యాయమే చేశామని చెప్పారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలు అయినా ఆయనను ఎమ్మెల్సీ చేసి కేబినెట్ లోకి తీసుకున్నామని అన్నారు. ఆ తరువాత శాసనమండలిని రద్దు చేయాలనుకున్నపుడు ఆయనకు రాజ్యసభ ఇచ్చి పదవిలో ఉంచామని గుర్తు చేశారు. ఇంత చేసినా ఆయన వైసీపీని వీడివెళ్ళారని అన్నారు. మోపిదేవి తాజాగా చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. గతంలో వైసీపీకి మోపిదేవి రాజీనామా చేసిన సమయంలో జగన్ ఏ విధంగా బాహాటంగా స్పందించలేదు. రతన్ టాటా అయితే రేపల్లె మోపిదేవి సొంత నియోజకవర్గం కావడం, నిన్నటిదాకా ఆయన వైసీపీ నేతగా ఉండడంతో ఆయన వెళ్ళిపోయినా ఆ ప్రభావం క్యాడర్ మీద పడకుండా ఉండేందుకు ఆయనకు ఏమి తక్కువ పార్టీ చేయలేదు అన్న సంకేతాన్ని జగన్ పంపించారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే వైసీపీ నుంచి వెళ్ళిన నేతల విషయంలో జగన్ కొంత అంతర్మధనం చెందుతున్నారా అన్న చర్చ కూడా ఉంది. ఇక చంద్రబాబు 2024 ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు అని జగన్ ఆరోపించారు. ఆయన అబద్ధాలు మోసాలను ప్రజలు నాలుగు నెలల వ్యవధిలోనే తెలుసుకున్నారు అని అన్నారు. బడ్జెట్ ని కూడా ఏపీలో ప్రవేశపెట్టలేకపోయారని కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. తాము ప్రతీ ఏటా బడ్జెట్ ప్రవేశపెట్టి అందులోనే సంక్షేమ కేలండర్ ని రిలీజ్ చేశామని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా వైసీపీ ప్రభుత్వం వాటి గురించి ప్రజలకు చెప్పకుండా ఏ సాకులూ వెతకకుండా పథకాలను అమలు చేసింది అన్నారు. ఈ రోజుల టీడీపీ కూటమి ప్రభుత్వం ఒక్క పథకం కూడా అమలు చేయలేకపోతోందని అన్నారు. వారు ఇంటింటికీ తిరిగి జనాలను ఎలా కలవగలరు అని జగన్ ప్రశ్నించారు. అయిదేళ్ళ పాలన ప్రతీ కార్యకర్త తలెత్తుకునేలా చేశామని అన్నారు. అందువల్ల గర్వంగా వైసీపీ క్యాడర్ ప్రతీ ఇంటికీ వెళ్లవచ్చు అన్నారు. కష్టాలు ఎల్ల కాలం ఉండవని చీకటి తరువాత వెలుగు వస్తుందని జగన్ కేడర్ కి దిశా నిర్దేశం చేశారు. తాను పదహారు నెలలు జైలులో ఉన్నానని తమ మీద అక్రమంగా కేసులు పెట్టారని అయినా ప్రజలు తనను సీఎం గా చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. అందువల్ల క్యాడర్ మనో ధైర్యం కోల్పోవద్దని ఆయన సూచించారు. బాగా పనిచేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మొత్తం మీద చూస్తే జగన్ రేపల్లె క్యాడర్ కి చెప్పినా మొత్తం పార్టీ కార్యకర్తలకే తనదైన సందేశం ఇచ్చారని అంటున్నారు. ఇక మోపిదేవి మీద జగన్ చేసిన కామెంట్స్ కి ఆయన నుంచి ఏ రకమైన రియాక్షన్ వస్తుందో చూడాల్సి ఉంది.

# నిలబడాలి

అవకాశం లేదు. అలాగని పేచీ పడే ధోరణి కూడా కనిపించడం లేదు. అందుకే మధ్యేమార్గంగా ఆయన మన కాళ్లపై మనం నిలబడాలి అని ముక్తాయించారు. ఇక, విశాఖ ఉక్కు విషయాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. ఇది వాస్తవం. చంద్రబాబు పర్యటనలో కేంద్ర మంత్రి కుమార స్వామితో భేటీఅయినా.. తన చేతుల్లో ఏమీ లేదేని.. అంతా మోడీదేనని తేల్చి చెప్పారు. దీంతో చంద్రబాబు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా మాట్లాడారు. మేం చేయాల్సినంతా చేస్తున్నాం. కానీ, విశాఖ ఉక్కు తీవ్ర నష్టాల్లో ఉంది అని వ్యాఖ్యానించారు. ఇలా.. కేంద్రం పై కనీసం పన్నెత్తు మాటకూడా అనకుండా.. చంద్రబాబు సర్దుకుపోతుండడం గమనార్హం.

జైల్లో నన్ను చంపాలనుకున్నారట: చంద్రబాబు

స్కిల్ డెవల్మెంట్ కేసులో కొద్ది నెలల ఏడాది క్రితం అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబును సీఐడీ అధికారులు, పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత చంద్రబాబుపై పలు కేసులు కూడా నమోదయ్యాయి. 53 రోజుల పాటు జైల్లో ఉన్న చంద్రబాబు ఆ తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా తాను జైల్లో ఉన్నప్పుడు తన అనుభవాలను చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే ఏపీ మాజీ సీఎం జగన్ పాలనపై సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. రతన్ టాటా వైసీపీ హయాంలో తనను 53 రోజులు జైల్లో ఉంచారని, ఆ సమయంలో తనను చంపాలని చూసినట్లు ప్రచారం కూడా జరిగిందని చంద్రబాబు షాకింగ్ కామెంట్లు చేశారు. జైలుపై డ్రోన్లు ఎగురవేశారని, సీసీ కెమెరాలు పెట్టారని చంద్రబాబు గుర్తు చేశారు. ఇక, దోమ తెర ఇవ్వకుండా తన ఆరోగ్యం దెబ్బతీయాలని చూశారని వాపోయారు. అయితే, కక్ష సాధింపు రాజకీయాలు తనకు ఇష్టం లేదని, కక్ష సాధించడం తన లక్ష్యం కాదని అన్నారు. ఐదేళ్లలో అందరికంటే ఎక్కువగా ఇబ్బంది పడింది తానేనని...తాను కూడా జగన్, వైసీపీ పాలన బాధితుడినేని చెప్పారు. నివాసంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ఈ ప్రభుత్వంపై, తనపై వైసీపీ నేతలు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, ఆ దుష్ప్రచారాన్ని ప్రజల దృష్టికి తీసుకువస్తామని అన్నారు. వైసీపీ దుష్ప్రచారం మరీ మితిమీరితే ఏం చేయాలో తనకు తెలుసని చెప్పారు. జగన్ పాలనలో విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి కేంద్ర సాయం అడిగానని, ఆ క్రమంలోనే ఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ సహా ఏడుగురు కేంద్ర మంత్రులను కలిశానని అన్నారు. జగన్ వంటి విధ్వంసకర వ్యక్తి చేతికి అధికారం వస్తే రాష్ట్రం ఏ విధంగా అతలాకుతలం అవుతుందో ఏపీ ఒక కేస్ స్టడీ అని చెప్పారు. సమైక్యాంధ్రలో మనం చేసిన డెవలప్మెంట్ వల్లే ఆ రాష్ట్రం ఇపుడు ఈ స్థితిలో ఉందని, విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ పాలన వల్లే మనం ఎక్కువ నష్టపోయామన్నారు. ఎవరికి ఓటు వేస్తే సుస్థిరమైన పాలన వస్తుందో ప్రజలు ఆలోచించాలన్నారు. దక్షిణ భారతదేశంలో పెడితే చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, అమరావతిని కలుపుతూ బుల్లెట్ ట్రైన్ వస్తే 4 కోట్ల మందికి ఉపయోగకరమన్నారు. గ్రామీణ రహదారుల కోసం కూడా రూ. 62,500 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారన్నారు. ఈ సోషల్ మీడియా జమానాలో అందరూ రాసేవాళ్లేనని, రాజకీయ పార్టీలు వందల ఛానల్స్ పెట్టేస్తున్నాయని... ఒక వార్త నిజమా? కాదా? అని తెలుసుకునే లోపే విషయాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. తిరుమల బ్రహ్మోత్సవాలు, బెజవాడ దుర్గమ్మ ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని... గడిచిన ఐదేళ్లలో ఇలా జరిగాయా? అని ప్రశ్నించారు.

# ఎల్లో మీడియా ఎల్లో బుక్?

ఎక్కిస్తోంది. టీడీపీ కూటమి నేతలు ఎమ్మెల్యేలు చేసిన తప్పులను అందులో పెడుతూ టీడీపీ కూటమి పెద్దలను ఆ విధంగా హెచ్చరిస్తోంది అన్న మాట. ఏపీలో కూటమి పాలనలో అందరూ కాదు కానీ చాలా మంది ఎమ్మెల్యేలు ప్రతీ నియోజకవర్గంలో చెలరేగిపోతున్నారని తమకు వచ్చిన అపరిమితమైన అధికారాన్ని వాడుకుంటూ వారు దందాలు చేస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ల్యాండ్ సాండ్ తో పాటు లిక్కర్ దందాలు కూడా చేస్తూ కూటమి ప్రభుత్వం పరువుని పలుచన చేస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. ఎంతో కష్టపడి టీడీపీని చంద్రబాబు అధికారంలోకి తెస్తే ఎమ్మెల్యేలు మాత్రం ఆ స్పృహ లేకుండా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు. వారు మద్యం సిండికేట్లని పెడుతున్నారని కమిషన్లు దందాలతో హడలెత్తిస్తున్నారు అని కూడా ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. అదే విధంగా చూస్తే నియోజకవర్గాల స్థాయిలో అవినీతి పెచ్చరిల్లుతోందని కూడా ఫిర్యాదులు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఎమ్మెల్యేల మీద బాహాటంగానే ఆరోపణలు వస్తున్నాయి. చేసేది కూడా టీడీపీ సానుభూతి పరులైన వారే కావడంతో కూటమి సర్కార్ ఇరుకున పడుతోంది అని అంటున్నారు. ఉచిత ఇసుక అని ప్రభుత్వం ప్రకటించినా అందులోనూ చాలా మంది వేళ్ళు పెడుతున్నారు. అది అత్యంత ఖరీదైన పదార్థంగా మారిపోయింది. అదే విధంగా భూ దందాలు కూడా యధేచ్ఛగా చాలా చోట్ల జరుగుతున్నాయని అంటున్నారు. ఇక లిక్కర్ షాపుల వ్యవహారంలోనూ అన్నీ తామే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు. దీంతో ఎల్లో మీడియా ఈ తరహా దందా రాయుళ్లను అందరికీ కలిపి ఒక్ లిస్ట్ తయారు చేసి మరీ ఎల్లో బుక్కులో రాస్తోందిట. దీనిని అధినాయకత్వానికి పంపిస్తే ఏ రకమైన చర్యలు తీసుకుంటారో కానీ ఇపుడు రెడ్ బుక్ కంటే ఎల్లో బుక్ హాట్ టాపిక్ గా మారింది. ఇది అధికారంలో ఉన్న వారినే టార్గెట్ చేస్తూ హడలెత్తిస్తోంది అని అంటున్నారు. చూడాలి మరి ఎల్లో బుక్ లో ఎవరి పేర్లు ఉన్నాయో ఎవరి మీద హై కమాండ్ సీరియస్ అవుతుందో అన్నది.

# బియ్యమో... రామచంద్రా!

రూ.100 నుండి రూ. 200 లకు పెరగడం చోద్యంగా వుందన్నారు.మధ్య తరగతి వర్గాలు వినియోగించే లలిత బెల్ డైమండ్ బ్రాండ్ లకు చెందిన బియ్యం 26 కిలోల బస్తాను బహిరంగ మార్కెట్లో రూ.1450 నుండి రూ.1600 మధ్య విక్రయిస్తుండగా కామన్ వేరైటీ బ్రాండ్స్ రూ.1,2 50 నుండి రూ.1,400 లకు ప్రీమియం రకాలు రూ.1,550 నుండి రూ.1,700కు అమ్మ తున్నారన్నారు. మిల్లర్ల సిండికేట్ వలన ధరలు కొండెక్కుతున్న ధోరణి వుందన్నారు. గత ఏడా ది ధాన్యం దిగుబడి నిరాశాజనకం కావడం వలన బియ్యం ధరలు పెరుగుతున్నాయన్న ప్రచారాన్ని మార్కెట్ వర్గాలు హల్ చల్ చేయిస్తున్నాయన్నారు. గత ఏడాది జూలై లో 25కిలోల ప్యాకేజ్డ్ బియ్యం పై కేంద్ర ప్రభు త్వం జి ఎస్ టి విధిం చడంతో అప్పట్లో రూ.100 రూపాయలు పెంచిన మిల్లర్లు 26 కిలోలకు పెంచి విని యోగదారులపై భారం పెంచుతూనే జి ఎస్ టి ఎగ్గొట్టే ఆదాయం పొందారన్నారు. పైగా ఎగుమతి రకాలపై 15 శాతం ఎక్సైజ్ డ్యూటీ పెంచా రని అందుకే బియ్యం ధరలు పెరిగాయని బురిడీ కొట్టిస్తున్న మార్కెట్ గుత్తాధిపత్యం తో నిత్యావసర బియ్యం ధర పెరిగి పోతోందన్నారు. బియ్యంతో బాటుగా బియ్యం రవ్వ ధర రూ.10 వరకు పెరిగిం దన్నారు. పారా బాయి ల్డ్ బ్రౌన్ రైస్ పై ఎగుమ తి సుంకాన్ని రూ.20 నుండి రూ.10 కి తగ్గిం చడం వలన కూడా మరింత ప్రభావం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం అంతంత మాత్రంగా వుండే రబీ పంట చేతికి వచ్చే సమయం రెండు నెలలు వున్నప్పటికీ మందుల కొరత వలన దిగుబడి తగ్గే అవకాశం ఉండడంతో వ్యూహం ప్రకారం బ్లాక్ మార్కెట్ ఏర్పడుతున్నదన్నారు. వినియోగదారులు ఆర్థికంగా నష్ట పోతున్న ప్పటికే పౌరసరఫరాల శాఖ అధికారుల తీరు యధారాజ తథా ప్రజ చందంగా వుందన్నారు. గోడౌన్లలో నిల్వ వున్న బియ్యాన్ని బహిరంగ మార్కెట్ కు తరలిస్తే ఇటువంటి దుస్థితి ఉండదన్నారు. లేకుంటే కార్తీక ధనుర్మాస సంక్రాంతి ముగిసే నాటికి మరో రూ.100 రూ.200 పెరిగే అవకా శం లేకపోలేదన్నారు.బియ్యం ధరలు అదుపు చేయకుంటే కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు.

# దెబ్బ మీద దెబ్బ

కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో గురువారం ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేసింది. రతన్ టాటా మరోవైపు నాంపల్లి ప్రత్యేక కోర్టులో మంత్రి కొండా సురేఖపై బీఆరెస్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ తరుపు న్యాయవాది మంత్రి కొండా సురేఖపై పిటిషన్ దాఖలు చేశారు. తన ప్రతిష్టను దెబ్బతీసేలా కొండా సురేఖ వ్యాఖ్యానించారని తన పిటిషన్ లో కేటీఆర్ పేర్కొన్నారు. కాగా... రాష్ట్రమంత్రి కొండా సురేఖ తనపట్ల చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. తనకు ఏమాత్రం సంబంధం లేని ఫోన్ ట్యాపింగ్ పైనా ఆమె అసత్యాలు మాట్లాడారని ఆయన మండిపడ్డారు. ఇదే క్రమంలో నాగచైతన్య–సమంత విడిపోవడానికి కూడా తానే కారణమంటూ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ సీరియస్ గా తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్దేశ్యపూర్వకంగా తనపై బురద జల్లారని.. తన ఇమేజ్ కు భంగం కలిగించాలనే లక్ష్యంతోనే తనపై అలాంటి వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసుల్లో పేర్కొన్నారు. ఓ మహిళ అయ్యి ఉండి సాటి మహిళ పేరును వాడుకొని వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దురదృష్టకరమని అన్నారు. మరోపక్క కేటీఆర్ పై చేస్తున్న రాజకీయ విమర్శల్లో భాగంగా నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు మంత్రి సురేఖ. దీంతో... నాంపల్లి కోర్టులో నాగార్జున క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా ఆమె నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిటిషన్ లో కోరారు!

# సచివాలయాల బాధ్యత ఎవరిది

ప్రభుత్వ పథకాలతో సహా అందించేందుకు వీటిని ఏర్పాటు చేశారు. రతన్ టాటా ఈ సచివాలయాల నిర్వహణ అన్నది కూటమి ప్రభుత్వానికి భారంగా ఉంది. ఎందుకు అంటే సిబ్బంది ఎక్కువగా ఉన్నారు. పైగా ప్రతీ రెండు వేల మందికి ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. దాంతో సచివాలయాలలో పది మందికి ఇద్దరు ముగ్గురుకి మాత్రమే పని ఉంది అని అంటున్నారు. వీరి విషయంలో ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం తేల్చబోతోంది. సచివాలయాలను పంచాయతీలను అప్పగించాలని అనుకుంటోందిట. ఆ విధంగా చేయడం వల్ల వీరి పనితీరు మీద అజమాయిషీ ఉంటుంది అలాగే వారి సేవలను ఏ విధంగా వాడుకోవాలో కూడా పంచాయతీలు చూసుకుంటాయని అంటోంది. మరో వైపు చూస్తే పంచాయతీలకు సమాంతరంగా సచివాలయాలను తెచ్చారని, దాని వల్ల పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. అంతే కాదు సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా మారిఒపయారు అని అంటున్నారు. ఇపుడు సర్పంచులకు న్యాయం చేయడం వారికే సచివాలయాల మీద పెత్తనం అప్పగించడం చేస్తారు అని అంటున్నారు. అదే విధంగా పంచాయాతీలకే అధికారాలు నిధులు విధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఇక ప్రతీ రెండు వేలకు ఒక సచివాలయం కాకుండా పంచాయతీకి ఒకటి ఉంటే చాలు అన్నట్లుగా నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. మిగిలిన అదనపు సిబ్బందిని కూడా ఇతర ప్రభుత్వ విభాగాలలో సర్దుబాటు చేస్తారు అని అంటున్నారు. పట్టణాలో ఉండే వార్డు సచివాలయాలను కూడా సంఖ్య తగ్గించి అక్కడి సిబ్బందిని కూడా వేరే శాఖలకు సర్దుతారు అని అంటున్నారు. మొత్తానికి సచివాలయాల రూపు షేపూ గతంలో మాదిరిగా ఉండదని అంటున్నారు. ఇక వాలంటీర్ల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. వారిని ఏ విధంగా ఉపయోగించుకోవాలన్నది కూడా ఆలోచిస్తారు అని అంటున్నారు.ఏది ఏమైనా సచివాలయాలు వాలంటీర్ల పంచాయతీకి ఒక పరిష్కారం మంత్రి వర్గ సమావేశంలో దొరుకుతుంది అని అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## 'మేక్ ఇన్ ఇండియా' ఏమైంది?

గత పది సంవత్సరాల క్రితం దేశమంతా హోరెత్తిన 'మేక్ ఇన్ ఇండియా' (భారత్‌లో తయారీ) మూగబోయింది. మేక్ ఇన్ ఇండియా గుర్తు అయిన ముందుకు అడుగు వేసే సింహం కదలకపోగా వెనకడుగు వేస్తున్నట్లు వుంది. 2014 సెప్టెంబర్ 25న ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు 2024 నాటికి మూడు లక్ష్యాలను సాధించాలని నిర్ణయించుకున్నారు. అవి ఒకటి, తయారీ రంగం వృద్ధి రేటును సంవత్సరానికి 12 నుండి 14 శాతానికి పెంచడం. రెండు, 2022 నాటికి ఆర్థిక వ్యవస్థలో పది కోట్ల మందికి అదనపు ఉద్యోగాలు ఇవ్వడం. మూడు, దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఉత్పాదక రంగం వాటాను 25 శాతానికి పెంచడం. 'అనుకున్నదొక్కటి అయ్యిందొక్కటి' లాగా ఈ పథకం అమలు తీరు వుంది. అందుకే పది సంవత్సరాలు పూర్తయినా 'మేక్ ఇన్ ఇండియా' సాధించింది ఏమిటో కేంద్ర ప్రభుత్వం, దాని అధినాయకులు చెప్పడంలేదు. భారత దేశాన్ని ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాల సరసన కూర్చోబెట్టాలంటే దేశీయ తయారీ రంగం అభివృద్ధి కావాలని అందుకు దేశంలోనే ఉత్పత్తి చేయడంపై దృష్టి పెట్టి, దిగుమతులను తగ్గించాలని పది సంవత్సరాల క్రితం కొత్తగా అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రకటించింది. దానికి 'మేక్ ఇన్ ఇండియా' అని పేరు పెట్టి 15 తయారీ రంగాలు, 12 సేవారంగాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. అందు లో ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్, పునరుత్పాదక ఇంధన రంగాలపై ప్రత్యేక కేంద్రీకరణ చేయనున్నట్లు చెప్పారు.

ఈ రంగాల్లో సాధించే పురోభివృద్ధి వల్ల పై మూడు లక్ష్యాలను సాధించి ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని నిలిపి 'విశ్వగురువు'గా అవత రిస్తామని చెప్పారు. వాస్తవానికి ఈ ఆలోచన మోడీ లేదా ఆయన ప్రభు త్వానిది కాదు, ప్రపంచ బ్యాంకుది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# అమ్మకంటే వేరే దైవం లేదు..అమ్మ అనే పలుకే శ్రీరామరక్ష



కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: 'అమ్మకంటే వేరే దైవం లేదు, అమ్మ అనే పలుకే శ్రీరామరక్ష' అని శ్రీ పరిపూర్ణానంద స్వామి అన్నారు. గురువారం శ్రీ పీఠంలో ఎనిమిదో రోజు అత్యంత ఘనంగా 'మహాశక్తి యాగం' కార్యక్రమం జరిగింది. కాకినాడ జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల పలు జిల్లాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. అంతే కాకుండా యూట్యూబ్ ద్వారా లక్షల మంది తిలకించారు. పవిత్ర మహా శక్తి యాగంలో గురువారం అష్టమి రోజున ఉదయం 9 గంటల నుంచే మహాశక్తి యాగం ప్రారంభమైంది. 70 వేల మందికి పైనే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో హాజరైన మహిళా భక్తులతో కాకినాడ అంతా ఎర్ర చీరలతో ఎరుపెక్కింది. ఇంత పెద్ద స్థాయిలో మహిళలచే 'శ్రీ లలితా సహస్ర విరాట్ పారాయణ' కార్యక్రమం జరగడం చరిత్రలో మొట్టమొదటి సారి అని స్వామి తెలిపారు. ఈ సందర్భంగా నవగ్రహ దోష పరిహారం కోసం లక్ష మంత్రార్చన కార్యక్రమం అత్యంత ఘనంగా వైభవంగా జరిగింది. అలాగే దేవీ కవచం, బగళాముఖి దేవి హోమంలను వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. 8వ రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీ బగళాముఖి దేవిగా అలంకరించారు. ఈ సంధర్భంగా భక్తులను ఉద్దేశించి పరిపూర్ణానంద స్వామి వారు మాట్లాడుతూ శత కోటి కుంకుమార్చన కార్యక్రమం గురువారం నాటికి 90 కోట్లకు చేరిందని తెలిపారు. మహాశక్తి యాగం ఎటువంటి ఆటంకాలు లేకుండా అమ్మ దయతో చాలా ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఇటువంటి మహా కార్యంలో పాల్గొంటున్న మీరు ఎంతో అదృష్టవంతులు అన్నారు.అందరూ కోరుకునేది సంపదలే కానీ మనం వెంట ఆపదలే నడుస్తూ ఉంటాయి.

సుఖము, దుఃఖము, సంపద, ఆపద, సంపత్తు, విపత్తు ఈ రెండు ద్వందం వైఖరులు.ఇవన్నీ ఒకదానికొకటి కలిసి ప్రయాణం చేస్తుంటాయి. విడగొట్టలేము కాబట్టి ఆపద వచ్చినప్పుడు సంపదలే కోరుకుంటారు. కేవలం ఆపదలే లేని సంపదలు మాత్రమే కోరగలిగే జీవితం ఎవరికైనా లభించిందా...అలా ఉండదు అని స్వామి వారు అన్నారు. దుఃఖం వద్దు, ఆపదల వద్దు, హాయిగా ఉంటే చాలు అని అందరూ కోరుకుంటాం. ఆపద లేని స్థితిని పొందాలనుకుంటే అమ్మను కొలవాలన్నారు. మీ సంకల్పానికి ఎక్కడా అవరోదాలే లేకుండా మిమ్మల్ని రాకుండా కట్టడి చేసే ప్రతిబంధకాలను ఎక్కడా దరి చేరనీయకుండా వాతావరణం మనకు బాగా సహకరిస్తుందన్నారు. 'అమ్మ పాదాలను పూజించండి, గురువు పదాలను అనుసరించండి. అమ్మ పాదాలను విడిచిపెట్టకండి గురువు పదాలను మరచిపోకండి' అని స్వామి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మనకు ఎలాంటి అవారాంతాలు లేకుండా మన సంకల్పం నేటితో 90 కోట్లకు చేరుకోబోతోందన్నారు.

మీ లక్ష్యం అమ్మ కావాలి మీ లక్ష్యం అమ్మ నామం కావాలని సూచించారు. మీ నిష్ఠలో ఎక్కడా ఎటువంటి అవాంతరాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తి విజయవంతం కావడానికి అనేకమంది తీవ్రమైన కృషి చేస్తున్నారన్నారు. మీరందరూ అమ్మవారి అనుగ్రహం పొందేందుకు భారీ ఏర్పాట్లు చేశారని వివరించారు. ఈ 'మహాశక్తి యాగం'తో అద్భుతమైన చరిత్ర కాకినాడలో ఆవిష్కృతమైందని ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారు ప్రకృతి సహజమైన వనరులను ఎందుకు ఇచ్చారు అంటే మనం ఆరోగ్యంగా బతకాలని అన్నారు. కాబట్టి పసుపుతో తయారైన కుంకుమతో మనం అర్చన తయారు చేయడం వలన ఎటువంటి ఇబ్బంది ఏమీ లేదు అన్నారు. అమ్మతో మనకు ముడి పడేవి మన బంధం ఆత్మబంధం అవ్వాలి. అమ్మతో మనకు కలిగి ఉన్న బంధం దైవికమైన బంధం. శక్తితో మేళవించుకునే అమ్మతో మన యొక్క బంధం అన్నారు. అలాంటి అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ శ్రీపీఠంలో ఒక చరిత్ర మనం రాశాం అని ప్రబోధించారు. చిన్నపిల్లల నుంచి పెద్ద వయసుల వారు వరకూ అమ్మను ఆరాధించడానికి వచ్చారు. స్త్రీమూర్తిగా పుట్టడమే అమ్మను ఆరాధించడానికి అర్హులు అన్నారు.ఇంత గొప్ప సన్నివేశాన్ని మనం ఆస్వాధిస్తూ మనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నటువంటి వారితో పాటు పోలీసు, మున్సిపాలిటీ, మీడియా అందరూ మంచి సహకారం అందిస్తున్నారన్నారు. ట్రస్ట్ ఆసుపత్రి నిర్వహకులు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఇలా ఒక్కొక్క వ్యవస్థ శ్రీపీఠంలో జరుగుతున్న మహాశక్తి యాగానికి సహాయ, సహకారాలు అందిస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఒక బిడ్డ, ఒక తల్లికి ఉన్న బంధం ఎలాంటిదో అమ్మతో ఉన్న బంధం అలాంటిదని అన్నారు. ఏమి తెలిసినా, తెలియకపోయి అరిచినా అమ్మ అనుగ్రహం లభిస్తుందన్నారు. మన చుట్టూ ఉన్న సంపదలను మనం తెలుసుకోవాలని స్వామి భక్తులకు ముఖ్యమైన అంశాలను ఈ సందర్భంగా సూచించారు.మొదటి అర్థంలో ధన, కనక, వస్తు, వాహన, రెండో అర్థంలో బంధు, మిత్ర, కళత్ర,(భార్య లేదా భర్త), పుత్రాలు (పిల్లలు), మూడో అర్థంలో కీర్తి, విద్య, శక్తి, సామర్థ్యాలు, నాలుగో అర్థంలో అన్న, వస్త్రాలు, దాశ దాసీలు....ఈ పదిహేను సంపదలు అన్నారు. ఈ 15 సంపదలు ఉన్నా, లేకున్నా ఆపదలు తెలుసుకుంటేనే హాయిగా బతకడానికి అవకాశం ఉంటుందన్నారు.

ఆపదల్లో మొదటిది బంధం. బంధం అంటే అజ్ఞానం వలన ఏర్పడే బంధం అన్నారు. అజ్ఞానం అంటే మనదై ఉన్న దానిని మనం మరిచిపోయి బ్రతకడం. బంధం మనది కాదు. శరీరమే నాది కాదన్నప్పుడు శరీరం బయట ఉన్న ఏదైనా మనది కాదు అని ఉద్బోధించారు. మొట్ట మొదట ఆపద బంధం అని చెప్పారు. ఆపదలు రెండు ఒకటి ప్రాణ, రెండు మాన నష్టం....దోషాలు మూడు మొదటిది రక్త దోషం శరీరానికి హాని చేస్తుంది. రెండోది చిత్త దోషం (అశాంతి), మూడోది బుద్ధి దోషం.... బాధలు నాలుగు....రుణ బాధ, శత్రు బాధ, గ్రహ బాధ, ఈతి బాధ...అలాగే భయాలు ఐదు...అగ్ని, చోర, రాజ, రోగ, మృతి అని తెలియజేసారు. మనం ఇక్కడ పూజ చేశాము వెళ్ళాము అని కాకుండా ఎందుకు చేస్తున్నాము అనేది తెలుసుకోవాలన్నారు. ఈ 15 ఆపదల నుంచి బయటపడాలంటే అమ్మవారి మంత్రాన్ని అందరూ జపించు కోవాలని పిలుపునిచ్చారు.

సర్వ ఆపదలన్నీ తొలగించి తర్వాత సంపదలను మనకు అమ్మ ఇస్తుందన్నారు. మీకు ఏది గొప్పది అని అనుకుంటే నా ప్రాణమే అమ్మ అని అనుకోవాలన్నారు. ప్రకృతిని మనకు కావలసినట్టుగా అమ్మ కాపాడుతుందన్నారు.

మనందరికీ ఆపదలు తొలగి సంపదలు కావాలి. అమ్మ అనుగ్రహంతో ఎప్పటికీ ఎవరికీ లోటు లేకుండా ఉండాలన్నారు. అమ్మ నామంతో, అమ్మ అనుగ్రహంతో అందరూ అమ్మకు చేరువ కావాలనే సంకల్పంతో అడుగులు ముందుకు వేయాలని సూచించారు. కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు పూజా కార్యక్రమంలో స్వయంగా పాల్గొని లలిత సహస్ర నామ మంత్రోచ్ఛరణ చేశారు. అమ్మవారి చీరపై గంగా భవాని అనే భక్తురాలు లలితా సహస్రనామం రాసి శ్రీ పరిపూర్ణానంద స్వామి వారికి అందించారు.

# పంచాయతీ గ్రంధాలయం ఏర్పాటుకు సలహాలివ్వండి

**- గ్రామస్తులకు అన్నవరం సర్పంచ్ విజ్ఞప్తి**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** మన అన్నవరం గ్రామంలో ఒక ప్రజా గ్రంధాలయాన్ని పంచాయతీ తరఫున ఏర్పాటు చేయాలని సంకల్పించాం. ఈ లక్ష్య సాధనకు విజ్ఞులైన గ్రామ ప్రజలు కాసింత తమ విలువైన సమయాన్ని కేటాయించి అమూల్యమైన సలహాలు, సూచనలను ఇవ్వాలని సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానికంగా ఉన్న చదువరులకు, పుస్తక పఠనాభిలాషులకు విజ్ఞాన, వినోద తాజా సమాచారాన్ని అందించేందుకే గాక గ్రామంలోను, గ్రామేతర ప్రాంతాల్లోనూ ప్రస్తుతం విద్యను కొనసాగిస్తున్న పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న ఉద్యోగార్థులకు ఉభయ తారకంగా ప్రయోజనకరంగా ఉండే లక్ష్యంతో ఈ పంచాయతీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ఉన్నత విద్యావంతుడైన సర్పంచ్ లక్ష్యం. ఈ లక్ష్యం సాధనలో భాగంగా త్వరలో ఏర్పాటు చేయబోయే పంచాయతీ గ్రంథాలయంలో దిన,వార, మాస వార్తా పత్రికలతో పాటు యోజన, కంపిటీషన్ సక్సెస్ రివ్యూ, కురుక్షేత్ర, ఎంప్లాయిమెంట్ న్యూస్ వంటి సంచికలను ఉంచాలని అనుకుంటు ఉన్నామని సర్పంచ్ తొలుత తన నిశ్చిత అభిప్రాయాన్ని వెల్లడిస్తూ గ్రామ పెద్దలు, విద్యాధికులు, యువత, ప్రజలు, రోటరీ, లయన్స్, సత్యదేవ స్వచ్ఛంద సంస్థ, వివిధ సంఘాల సలహాల నుంచి కూడా సలహాలను కోరుతూ సామాజిక మాధ్యమాల వేదికగా సర్పంచ్ కుమార్ రాజా గురువారం ఒక బహిరంగ ప్రకటనను విడుదల చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలంలో 13 పంచాయతీలు, ప్రత్తిపాడు మండలంలో 20 పంచాయతీలు, శంఖవరం మండలంలో 14 పంచాయతీలు, రౌతులపూడి మండలంలో 26 పంచాయతీలు ఉన్నాయి. అయితే ఈ మండలాల్లో కొన్ని పంచాయతీల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్వల్ప సంఖ్యలో నిర్వహిస్తున్న అనుబంధ శాఖా గ్రంథాలయాలు ఉండగా నియోజకవర్గంలోని 127 గ్రామాలకు గానూ అత్యధిక గ్రామాల్లో గ్రంథాలయాలు అస్సలు లేనేలేవు. ఇక్కడ ఇంకో మాట వివరంగా చెప్పుకోవాలి. పంచాయతీలే స్వయంగా నిర్వహిస్తున్న గ్రంథాలయాలు కూడా లేవు. శంఖవరం మండలంలోని కత్తిపూడి పంచాయతీలో కూడా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలన్న ఏళ్ళ నాటి కల నెరవేరకుండా పోతూనే ఉంది. ఈ నేపథ్యంలో అన్నవరం పంచాయతీ తరఫున పంచాయతీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా తన సర్పంచ్ ఎన్నికలు ముందు నుంచి బలంగా సంకల్పించారు. తాను సర్పంచ్ గా ఎన్నికైన తొలి నాళ్ళలో 27 మార్చి 2021 న గ్రామాభివృద్ధి ప్రతిపాదనలు, సలహాలను కోరుతూ పంచాయతీ కార్యాలయంలో ప్రజావేదికను నిర్వహించారు. అప్పుడే సర్పంచ్ పలు అభివృద్ధి అంశాలతో పాటు పంచాయతీలో గ్రంథాలయం ఏర్పాటు, ఆవశ్యకత, తన ఉద్దేశాన్ని బలంగా చెప్పారు. దానికి ప్రతిస్పందిస్తూ లయన్ కొమ్ముల వెంకటకృష్ణ రామచంద్రరావు మాట్లాడుతూ... అన్నవరం గ్రామం బెండపూడి, తొండంగి గ్రామాలతో కలిపి ఉన్నందున అన్నవరంను మున్సిపాలిటీ చేసేందుకు ఆలోచించాలని ప్రతిపాదించారు. పారిశుధ్యం మెరుగుపరచి, క్రీన్ గ్రీన్ గా తీర్చి దిద్దాలన్నారు. వైద్యులంతా గ్రామాభివృద్ధికి సహకరిస్తామని, తన వంతుగా పెద్ద మొత్తంలో నగదు విరాళం ఇవ్వడంతో పాటు గ్రామంలో విద్యుత్ దహన వాటిక ఏర్పాటుకు ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం విడుదలకు, గ్రంధాలయం ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామి మేరకు లయన్ కొమ్ముల వెంకటకృష్ణ రామచంద్రరావు హామీ ప్రస్తుతం గ్రంధాలయం ఏర్పాటుకు అక్కరకు రావాల్సి ఉంది.

## అధిక బరువుతో
# కీళ్ళు అరుగుదల
## డా. చల్లా భావ తేజ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉంటే బరువు పెరుగుతారని దీంతో కీళ్ల త్వరగా అరిగి పోయే అవకాశం ఉందని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ చల్లా భావ తేజ పేర్కొన్నారు. రమణయ్యపేట రాయుడు పాలెం ఏపీ ఎస్పీ మూడో బెటాలియన్ పోలీసు విశ్రాంతి ఉద్యోగుల సంఘ కార్యాలయంలో భావశ్రీ ఆర్థోపెడిక్ అండ్ ఈ ఎన్ టి క్లినిక్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జంక్ ఫుడ్ అధి కంగా తీసుకోవడం, శారీరక వ్యాయామం లోపిం చడంతో స్థూలకాయం ఏర్పడుతుందని అన్నారు. దీంతో నడవ లేని పరిస్థితి ఏర్పడటంతో పాటు అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు, పక్షవాతం, వందత్వం వంటి సమస్యలు ఏర్పడ తాయని అన్నారు. దీనిని అధిగ మిం చడానికి ప్రతిరోజు సమతుల ఆహారాన్ని తీసుకోవాలని, వ్యాయామం చేయాలని, మాన సికంగా ఉత్సా హంగా ఉండాలని డాక్టర్ భావతేజ తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంజు ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వ ర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ డాక్టర్ చల్లా భావతేజ ను ఘనంగా సత్కరించారు. సంఘ అధ్యక్షులు డివి సత్య నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాజా భజంత్రిల నడుమున
# బతకమ్మ ఉత్సవాలు

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం గ్రామంలో శ్రీ విజయ దుర్గ మాత ఆలయం ఆవరణలో గురువారం రాత్రి బతుకమ్మ ఉత్సవాలు హట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహి ళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మను రక రకాల పూలతో అలంకరించి పూజించారు. గ్రామంలో బాజా భజంత్రిల నడుమున బతకమ్మల ను మహిళలందరు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మహిళలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలి
### ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం వెలంపేట లో జనసేన పార్టీ నాయకురాలు సూర్యవతి ఇంట దుర్గమ్మ అమ్మవారిని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కుటుంబసమేతంగా సందర్శించి అమ్మవారిని దర్శించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరవాలమ్మ తల్లి గుడి వద్ద కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం అచ్చిపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీ అరవాలమ్మ తల్లి గుడి వద్ద దేవీ నవరాత్రులు పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కుంకుమ పూజ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి, బత్తుల వందనాంబిక పాల్గొని అమ్మవారిని దర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు వేద పండితులు ఘనంగా ఆహ్వానం పలికారు. బత్తుల వెంకటలక్ష్మి అమ్మవారికి చీర సారె అందజేశారు. అనంతరం అక్కడే గుడి వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## యిన్నమూరి దీపు సహకారంతో
# భక్తులకు అన్నసమర్పణ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గోదావరి గట్టున వేంచేసి యున్న పురాతన శ్రీ ఉమా మార్కండేయేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రి వేడుకల్లో భాగంగా అమ్మవారికి ప్రతీరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు,అభిషేకాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు ఆధ్వర్యంలో వెయ్యి మంది భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు యిన్నమూరి దీపు, మజ్జి రాంబాబు, ఆర్యాపురం బ్యాంక్ వైస్ చైర్మన్ పోలాకి పరమేష్ మాట్లాడారు. ప్రతీ ఏటా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను స్వయంభువుగా వెలసిన అమ్మవారి ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం, సాయంత్రం అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతున్నాయన్నారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. యిన్నమూరి దీపు సహకారంతో భక్తులకు ఇంత పెద్ద ఎత్తున అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ఎప్పుడు భక్తులకు ఈ విధంగా ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించ లేదన్నారు. ఆ అమ్మవారి ఆశీస్సులు భక్తు లందరిపైనా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు పెద్దింటి నీలకంఠశర్మ, కార్యనిర్వహణాధికారి పి.రాజాబాబు, టీడీపీ నాయకులు మండవిల్లి శివ, శెట్టి జగదీష్,చించినాడ తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైన్ ఏర్పాటుకు ఉన్న సమస్యలు

## క్లియర్ చేయండి

జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

కోటిపల్లి- నరసాపురం ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల పరిధిలో ఉన్న సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ , రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమావేశమై సమీక్షించారు. గత నెలలో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్లో భాగమైన అమలాపురం మండలం బట్నవిల్లి - మల్కిపురం మండలం గుడిమెళ్ళంక వరకు ఉన్న ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో డిపార్ట్మెంట్ల వారీగా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతున్న గ్రామాలలో వివిధ శాఖల అధికారులతో బృందాలు నియమించి సర్వే చేశారు. ఆయా బృందాలు శాఖల వారీగా ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో ఉన్న సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాంగానికి నివేదిక సమర్పించారు. ఆయా సమస్యలను పరిష్కరించడానికి క్షేత్రస్థాయి అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బట్నవిల్లి నుంచి గుడిమె ళ్ళంక వరకు రైల్వే లైన్మెన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శివకోడు చింతపల్లి దగ్గర ప్రతిపాదిత రైల్వే లైన్ గెయిల్ పైప్లైన్ ను క్రాస్ అవుతుందని అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంటుందని గెయిల్ అధికారులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి కుదురు మండలం కొండాలమ్మ చింత వద్ద కూడా ఓఎన్జిసి పైప్లైన్లను ప్రతిపాదిత రైల్వే అలైన్మెంట్ లైన్ క్రాస్ అవుతుందని.. పైప్ లైన్లకు డామేజ్ అవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఓఎన్జిసి అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. మల్కిపురం మండలం గుడిమెల్లంక గ్రామంలో 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉందని.. ఆ చెరువు మీద ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతుందని .. సంబంధిత గ్రామపంచాయతీ ప్రజలను ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు తహసిల్దార్లు రైల్వే లైన్ అలైన్మెంట్ లో భాగంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను క్రోడీకరించి రైల్వే అధికారులకు అందించడం జరుగుతుందని.. రైల్వే అధికారులు వాటికి తగ్గట్టు అవసరమైన చోట్ల ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడం రైల్వే లైన్ అలైన్మెంట్లో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం వంటివి చేస్తూ రైల్వే నిర్మాణ పనులు మొదలుపెట్టాలని కలెక్టర్ సూచించారు.

రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ.. రైల్వే లైన్ కోనసీమ ప్రజల చిరకాల స్వప్నమని.. కోనసీమ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్నాయని.. ఎట్టి పరిస్థితుల్లోనూ రైల్వేలైన్ను నిర్మించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయడానికి రైల్వే మార్గం చౌకైనదన్నారు. 2000 సంవత్సరంలో శంకుస్థాపన చేసిన రైల్వే లైన్ను ఇప్పటికీ పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రతిసారి రైల్వేలైన్లైన్మెంట్లు మారుస్తున్నారని.. ఇంతవరకు భూసేకరణ పూర్తి చేయలేదని.. అలైన్మెంట్, భూ సేకరణ పూర్తి చేసి కోనసీమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారులు కే మాధవి, శ్రీకర్, కతీబ్ కౌశర్ బానో, రైల్వే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రామలింగరాజు, వివిధ జిల్లా అధికారులు తహసిల్దారులు, ఓఎన్జిసి గేయిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి జనజీవన స్రవంతిలోకి

# కలిసిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులు



వివరాలు వెల్లడించిన చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు సబ్ డివిజన్ నందు చింతూరు ఏ ఎస్పి పంకజ్ కుమార్ మీనా ఎదుట ఇద్దరు సిపిఐ (మావోయిస్టు) పార్టీ సభ్యులు గురువారం లొంగి పోయారు నీ వివరాలను చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు వివరాల్లోకి వెళితే చతిస్గడ్ రాష్ట్రం కిష్టారం ఏరియా కమిటి, 8 ప్లటూన్, పార్టీ సభ్యుడు అయిన ముచ్చిక ఐత, వయస్సు 20 సంవత్సరాలు అలాగే చత్తీస్గడ్ రాష్ట్రం సుక్మా జిల్లా, బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధి, దంతెస్పురం గ్రామస్తుడు మరియు కుంట ఏరియా కమిటీ, కొంటా పార్టీ సభ్యురాలు అయిన మడకం సాంగే, వయస్సు 20 సంవత్సరాలు ఛత్తీస్గడ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధి, కింద్రెల్పాడ్ గ్రామస్తురాలు వీరిద్దరూ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి జనజీవ స్రవంతిలో కలిసి నట్లు ఆయన తెలిపారు.వీరిలో మావోయిస్ట్ పార్టీ, కిష్టారం ఏరియా కమిటి, 8 ప్లటూన్, పార్టీ సభ్యుడు అయిన ముచ్చిక ఐత ఈయన 16 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు అప్పటి కిష్టారం ఏరియా కమిటీ, కమాండర్ తన గ్రామాన్ని తరచుగా సందర్శించి, %జచీవీ% బృందం సహాయంతో గ్రామస్తులను పాడటం మరియు నృత్యం చేయడం ద్వారా ప్రేరేపించి, ప్రజలకు సేవ చేయడానికి పార్టీలో చేరడానికి గ్రామస్తులను మావోవాదుల భావజాలం వైపు ప్రేరేపించడం ద్వారా ముచ్చిక ఐత ఆకర్షితుడై 2020 సంవత్సరం నుండి 2021 సంవత్సరం వరకు మావోయిస్ట్ పార్టీలో మిలీషియ సభ్యుడిగా పనిచేశాడు.2021 వ సంవత్సరంలో ఈయనను కిష్టారం ఏరియా కమిటీలోకి సభ్యుడిగా తీసుకోవడం జరిగినది అని అన్నారు అప్పటి నుండి జూన్ నెల 2022 సంవత్సరం వరకు కిష్టారం ఏరియా కమిటీలో పనిచేయడం జరిగింది.తదుపరి అనేక మావోయిస్టు పార్టీ కార్యక్రమాల్లో ఈయన పాల్గొనడం జరిగింది అని అలాగే మరో సభ్యురాలు మావోయిస్ట్ పార్టీ, కుంట ఏరియా కమిటి, కుంట పార్టీ సభ్యురాలు అయిన మడకం హంగే ఈమె కూడా సొంత గ్రామం కింద్రెల్పాడ్ గ్రామం, బెజ్జి, లిమిట్స్, సుక్మా జిల్లా, చత్తీస్గడ్ రాష్ట్రంలో ఉంటూ 2017లో, కొంటా మాజీ కమాండర్ (ఏప్రిల్ 2024లో లొంగిపోయిన) వెట్టి భీమా, బృందంతో కలిసి కింద్రెల్పాడ్ గ్రామంలో ఆ సమయంలో వెట్టి భీమా, మడకం హింగే యొక్క తండ్రి అయిన మడకం ముకాను మీ కుటుంబ సభ్యులలో ఒకరిని మావోయిస్ట్ పార్టీలో చేరాలని బెదిరించగ కొన్ని కారణాల వల్ల హింగే ను మావోయిస్టు పార్టీ లో చేర్పించటం జరిగిందని తెలిపారు ఈమె కూడా పలు మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొన్నది అని తెలిపారు.వీరిద్దరూ కూడా మావోయిస్టు పార్టీ యొక్క సిద్ధాంతాలకు విసిగిపోయి. పార్టీలో పని చేసినప్పుడ మావోయిస్టు పార్టీకి చెందిన ఆదివాసియేతర నాయకుల నుండి వివక్షత మావోయిస్టు పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం మరియు పార్టీ భావజలం మీద భ్రమలు తొలిగిపోవడం. మావోయిస్టు పార్టీ కి పట్టున్న ప్రదేశాలలో పోలీసులు గస్తీ పెరగడం మరియు కొత్త పోలీస్ క్యాంప్ లు పెట్టడం వల్ల స్వేచ్ఛగా తిరగలేక ప్రాణ భయానికి గురికావడం. మావోయిస్టు అగ్రనేతల బట్టలు ఉతకడం మరియు మావోయిస్టు టాప్ కేడర్ యొక్క ఇతర వ్యక్తిగత పనులు వంటివి చేయించడం పై విరక్తి చెంది అగ్రనేతలు ఇలాంటి పనులు అప్పగించుట ద్వారా మావోయిస్టు పార్టీకి చెందిన గిరిజనేతర నాయకులు దుర్వినియోగం చేయడం, గుత్తికోయ యువకుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని మావోయిస్టు పార్టీ నాయకులు వారిని పార్టీలో చేర్చుకోవటం అన్నింటిని మించి వీరు వారి యొక్క ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాల గురించి తెలుసుకొని మావోయిస్టు పార్టీని వీడి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకోవడం. పలు కారణాల వల్ల వీరిద్దరూ ఈరోజు జన జీవన స్రవంతి లో కలవటం జరిగిందని తెలిపారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసు కార్యక్రమాల అనగా పరివర్తన కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని అలాగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలతో గిరిజన ప్రజలకు చేరువవుతున్న పోలీసులు. స్ఫూర్తి ప్రేరణ వంటి కార్యక్రమలా ద్వారా ఎంతో మంది గిరిజన యువతి, యువకులు కు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందనీ ఇటీవల కాలంలో ప్రభుత్వం యొక్క ఆకర్షణీయమైన పునరావాస విధానం, సరెండర్ రివార్డ్ అమౌంట్ తో పాటు భూమి, ఉద్యోగం మరియు ఇతర ప్రయోజనాలను అందజేస్తుంది. కావున అనేక మంది మావోయిస్టులను పోలీసుల ముందు లొంగిపోయాల చేస్తుంది అని ఆయన వెల్లడించారు. వీరికి మొత్తం ఒక్కొకరికి 1 లక్ష చొప్పున రివార్డ్ మరియు అర్హత ఉన్న అన్ని ఇతర సౌకర్యాలు అందించబడతాయి అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సీఐ తెల్లం దుర్గా ప్రసాద్, చింతూరు ఎస్సై పి. రమేష్, కమండెంట్ కె ఎస్ మాట్యూ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో

# స్వామిలకు అన్నదానం

సంక్రాంతి వరకు భక్తులకు కొనసాగిస్తాం.. శ్రీ ధర్మశాస్త్రా ఆధ్యాత్మిక సంస్థ ధర్మకర్తలు వెల్లడి



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక గౌతమ ఘాట్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో విజయదశమి నుంచి అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు శ్రీ ధర్మశాస్త్రా ఆధ్యాత్మిక సంస్థ ధర్మకర్తలు జక్కంపూడి విజయ లక్ష్మి,చల్లా శంకరరావు,పొలసానపల్లి హనుమంత రావు చెప్పారు. అయ్యప్ప మాల ధరించిన వారికే కాకుండా భవాని మాల,శివమాల ధరించిన భక్తులకు కూడా భోజనం అందిస్తామన్నారు. ప్రతియేటా మాదిరిగానే అన్నదాన కార్యక్రమం సంక్రాంతి వరకు కొనసాగుతుందని తెలిపారు. రాజమహేంద్రవరం అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జక్కంపూడి విజయ లక్ష్మి మాట్లాడుతూ స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన రావు సంస్థాపకులుగా నిర్మించిన అయ్యప్ప ఆలయం 2011మార్చి 10వ తేదీన ప్రారంభమైందని గుర్తుచేసారు.ఆ ఏడాది నుంచి ఆయన సంకల్పం తో ప్రారంభించిన అన్నదాన కార్యక్రమం ఆయన ఆశయాల మేరకు ధర్మకర్తలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ ఆలయం అందరిదీ అనే భావనతో ఎన్నో ఇబ్బందులను సైతం అధిగమించి నిర్వహణ చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.అయ్యప్ప భక్తుల మాలధారణ సీజన్ నాలుగు నెలలే కావడంతో సీజనల్ టెంపుల్ గా ఉందని, అయితే అన్ని రోజులూ సందడిగా ఉండేలా తీర్చిదిద్దుతున్నా మని తెలిపారు. మాలధారణ చేసేవారికి శివాలయం ఇక్కడ లేదని తెలుసుకుని వాయులింగాన్ని ప్రతిష్ట చేశామని తెలిపారు.మేథా దక్షిణామూర్తి,లక్ష్మీ హయగ్రీవ,సువర్చలా ఆంజనేయ స్వామి విగ్రహాలు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు.అలాగే మన్యం ఎలక్ట్రికల్స్ వారి కోరిక మేరకు వీరభద్రస్వామి ఆలయాన్ని కూడా నిర్మించు కోడానికి ధర్మకర్తలు అంగీకారం తెలిపారని విజయలక్ష్మి చెప్పారు.మణికంఠునికి ఊయల కూడా ఏర్పాటుచేయబోతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా చల్లా శంకరరావు మాట్లాడుతూ స్వర్గీయ జక్కంపూడి రామమోహనరావు సంకల్పంతో ప్రారంభించిన అన్నదాన కార్యక్రమంలో ప్రతి యేటా భక్తులకు చక్కటి రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నట్టుగానే ఈ ఏడాది కూడా భోజనం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిరోజూ రెండువేల నుంచి మూడు వేలమంది భోజనం చేస్తున్నారని తెలిపారు. గత ఏడాది లక్షా 40వేలమందికి భోజనం అందించగా ఈ ఏడాది కూడా అదే అంచనాకు చేరుకుంటామని తెలిపారు.దాతలు విరివిగా సహకారం అందిస్తున్నారని శంకరరావు చెప్పారు. కోటి 15లక్షల రూపాయల విరాళాలల ను డిపాజిట్ చేశామని,ఈవిధంగా నిధి ఏర్పాటుచేయడం వలన భవిష్యత్తులో దానిపై వచ్చే వడ్డీతో అన్నదానం కొనసాగించవచ్చని ఆయన చెప్పారు.పొలసానపల్లి హనుమంతరావు మాట్లాడుతూ జక్కంపూడి రామమోహనరావు సంకల్పంతో ప్రారంభించిన అన్నదానం ప్రతియేటా కొనసాగిస్తున్నామన్నారు.

**చాపరాల రామచంద్ర రావు పేరిట రూ 65వేలు విరాళం అందజేత:**
అయ్యప్ప ఆలయంలో జరిగే అన్నదానం కోసం లక్ష్మీ సాయినాథ్ ఎంటర్ ప్రైజెస్ అధినేత చాపరాల రామచంద్రరావు పేరిట ఆయన ధర్మపత్ని సరస్వతి,కుమారుడు జగదీశ్, కోడలు శ్రీక్రాంతి, మనవరాలు సంయుక్త 65వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.వారిని ధర్మకర్తలు అభినందించారు.మంతెన కేశవరాజు, తోట సుబ్బారావు, ఇమంది మోహనరావు,దవులూరి రామకృష్ణ,చలపతి గురుస్వామి, పడాల శ్రీనివాస్, సూరంపూడి శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.

పౌరసరఫరాల శాఖ తీరుపై ఎమ్మెల్యే

# వనమాడి అసహనం

అధికారులు ద్వారంపూడికి తొత్తులుగా పనిచేస్తున్నారని విమర్శ



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :**
పౌరసరఫరాల శాఖ చెందిన అధికారులు నిర్వహిస్తున్న తీరుపై కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అసహనం వ్యక్తం చేశారు. కాకినాడ పోర్ట్ ఏరియాలో ఐదు సార్టెక్స్ మిల్లులకు 15 రోజుల క్రితం అక్కడ కార్యకలాపాలు ఆపాలంటూ నోటీసులను పౌర సరఫరాల అధికారులు ఇచ్చినట్లు చెప్పారు. ఐదు మిల్లులు కార్యకలాపాలు ఆపివేయగా ఈ ఐదు మిల్లులుపై సుమారు 5వేల మంది వరకు కుటుంబ సభ్యులు జీవిస్తున్నారన్నారు. ఇవేమీ పట్టించుకోకుండా ఇదే ఏరియాలో శ్రీ చిత్ర ఆగ్రో ఎక్స్పోర్ట్ మిల్లు తీసుకున్న నోటీసులను పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా మిల్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ మిల్లు కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారిదని చెప్పారు. గురువారం ఎమ్మెల్యే వనమాడి ఆ మిల్లులో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఆపై విషయాలను వివరించారు. కాకినాడలో పౌరసరఫరాల అధికారుల తీరు సరిగా లేదని ఇంకా వారు వైకాపా నేతల కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని వీరిపై ఫిర్యాదు చేయనున్నట్లు వనమాడి చెప్పారు.



# వృద్ధులకు ఆహారం వితరణ

జీసస్ మినిస్ట్రీ ఆర్థిక సహాయంతో ప్రతినెల సేవాకార్యక్రమాలు అడ్మిన్ సుంకర గణేష్ వెల్లడి

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** సి.సి.యమ్. చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కపిలేశ్వరం మండలం టేకు గ్రామ వాస్తవ్యులు సుంకర గణేష్ రాజస్థాన్ లో రిలయన్స్ కంపెనీలో పని చేస్తు, జీసస్ మినిస్ట్రీ వాట్సాప్ గ్రూపును ప్రారంభించి తన సంపాధనలో కొంత నిరుపేదలకు హెచ్చించి, ప్రతినెల సహాయం చేస్తున్నారు.అక్టోబర్ నెలలో రాజమహేంద్రవరం రూరల్ నామవరం మానవీయ వృద్ధాశ్రయం లో వృద్ధులందరికి ఆహారం వితరణ చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రతినెల జీసస్ మినిస్ట్రీ ఆర్థిక సహాయంతో సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా.ద్వారపూడి శ్రీను ఆధ్వర్యంలో నిరుపేదలకు సహాయం చేయడం జరుగుతుంది. ఈ నెల మానవీయ ఆశ్రమంలో వృద్ధులందరికి ఆహారం పెట్టడం చాల సంతోషంగా ఉందని అన్నారు. డా.శ్రీను మాట్లాడుతూ జీసస్ మినిస్ట్రీ వాట్సప్ గ్రూపు ద్వారా గణేష్ తన ఆర్థిక సహాయంతో ప్రతినెల ఇప్పటివరకు పలు సేవాకార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ మధ్యనే విజయవాడలో వరద బాధితులకు గణేష్ సహాయం చేశారని అన్నారు. గణేష్ వలె అందరూ ముందుకొచ్చి పేదలకు సహాయం చేయాలని కోరారు.



## చేడి తాలింఖాన
## మహోత్సవం చూద్దాం రండి..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం, కొంకాపల్లి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అంగరంగ వైభవంగా జరిగే చేడి తాలింఖానా ఊరేగింపు మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్ చిక్కాల రాంబాబు, యిండుగుల ఆనంద్, జనసేన నాయకులు పనసా బుజ్జి ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ చిక్కాల గణేష్, మాజీ కౌన్సిలర్ జంగా అబ్బుయి వెంకన్న, ది. అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఎనిమిదవ రోజు శ్రీ దుర్గాదేవి అలంకరణలో
## దర్శనం ఇచ్చిన శ్రీదేవి అమ్మవారు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం శ్రీ దేవీ మార్కెట్ లో వేంచేసియున్న శ్రీ దేవీ అమ్మవారు గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీ దుర్గా దేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు శ్రీదేవి నవరాత్రిల్లో ప్రతీ రోజూ చేసే అన్నదాన కార్యక్రమం లో భాగంగా గురువారం రోజున తోట పుండరీకాక్షులు కుమారులు తోట రాము, తోట గోవిందరాజు, వారి ధన సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి రెండు రంఘస్తల నాటకాలు ప్రదర్శింపబడ్డాయి(1) శ్రీ రామాంజనేయ యుద్ధం, నాటకంలో పాత్రధారులు శ్రీ రాముడుగా పి.రామాంజనేయులు, ఆంజనేయులుగా పి.లక్ష్మణరావు, నటించగా (2) వ నాటకం శ్రీ కృష్ణ తులాభారం,పాత్రధారులు శ్రీ కృష్ణుడు గా ఎ.కోటేశ్వరరావు, సత్య భామ గా రత్న శ్రీ, నటించి రంఘస్తల అభిమానులను రంజింపజేసారు

### బేతాళ స్వామి ఉత్సవాన్ని
## ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీ విజయ బేతాళ స్వామి తీర్థం మరియు వాహన మహోత్సవం ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణం జరుపుకోవాలని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డి.ఎస్.పి వై గోవింద రావు అన్నారు. అంబాజీపేట పెద్దవీధిలో ఏబీఎన్ కళ్యాణ మండపంలో గురువారం సీఐ భీమరాజు అధ్యక్షతన మండలం లో 13 శెట్టిబలిజల పాలాలకు సంబంధించిన వాహన మహోత్సవ పెద్దల కమిటీతో, శ్రీ విజయ బేతాళ స్వామి ఉత్సవ కమిటీతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ గోవిందరావు మాట్లాడుతూ ఈనెల 16వ తారీఖున విజయ భేతాల స్వామి వారి 58వ వాహన మహోత్సవం తీర్థం వాహన మహోత్సవంనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పండుగను, తీర్థాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఎటువంటి అశ్లీలత నృత్యాలకు చేయకూడదని అన్నారు. యువత మోటార్ సైకిళ్ళు లైసెన్సులు తీసివేసి రైడింగులు చేయకూడదని అన్నారు. ఒక వాహనం దగ్గర కేవలం రెండు కత్తులు మాత్రమే పోలీసు వారు సీల్ వేసి, స్టాంపు వేసి, సంతకం చేసి ఇచ్చిన రెండు కత్తులను మాత్రమే ఉపయోగించాలని అన్నారు. వాలంటరీస్ కోసం ప్రత్యేక డ్రెస్ కోడ్ , బ్యాడ్జీలను కలిగి ఉండేలా చూడాలని అన్నారు. అంబాజీపేట నాలుగు రోడ్లు జంక్షన్లో ఇసుక తొట్టెలు, వాటర్ డ్రమ్ములు ఉంచాలని అన్నారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డి.ఎస్.పి గోవిందరావు తెలిపారు. బాణాసంచి కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని కమిటీ పెద్దలతో చెప్పారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట ఎస్సై కే చిరంజీవి , ఉత్సవ కమిటీ పెద్దలు శీలం మోహన్ రవు, దొమ్మేటి రామారావు, దొమ్మేటి సత్యమోహన్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, గుత్తుల శ్రీను, మట్టపర్తి వెంకటేశ్వరరావు, మట్టపర్తి సోమేశ్వరరావు 13 గ్రామాల ఉత్సవ కమిటీ పెద్దలు, యువత పాల్గొన్నారు.


## జల్లి సుజాతకు అరుదైన డొక్కా సీతమ్మ అవార్డు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణానికి చెందిన సామాజిక సేవకురాలు, సాయి సంజీవని మహిళా నడకా యోగ ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షురాలు జల్లి సుజాతకు డొక్కా సీతమ్మ ఇన్స్పిరేషనల్ అవార్డు అందుకున్నట్లు సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో హెచ్ఐవి బారిన పడ్డ వారిని గుర్తించి మానవతా దృక్పథంతో ప్రతి నెల న్యూట్రిషన్ ఫుడ్ ను అందిస్తూ, టీబీ పేషెంట్లకు సహాయ సహకారాలు చేస్తూ, ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్నవారికి సైతం తన వంతు శక్తివంతం లేకుండా పలు సేవ కార్యక్రమాలు నిర్విరామంగా సేవ చేస్తున్న జల్లి సుజాతను గుర్తించిన ఫిలాంతోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ వారు ఈ అరుదైన డొక్కా సీతమ్మ అవార్డును కాకినాడ నాగమల్లి తోట సమీపంలో ఉన్న సత్కళ వాహిని ఫంక్షన్ హాల్లో అధికార ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డును అందించి, మెమొంటో ద్వారా ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సుజాత పాత్రికేయులతో మాట్లాడుతూ అరుదైన డొక్కా సీతమ్మ అవార్డును నాకిచ్చి నన్ను ఎంతగానో సత్కరించిన ఫిలాన్త్రో ఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు అద్దంకి రాజాకు, కోఆర్డినేటర్ డాక్టర్ జల్లి విక్టర్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మానికి స్వర్ణధార హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సైకాలజిస్ట్ నందిక మహాలక్ష్మి కుమార్ అధ్యక్షత వహించగా, శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్ర మానికి ఏపీఎస్ పి ఎఫ్ కమాండెంట్ ఎస్పీ కొండా నరసింహా రావు మరియు శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు సంకురాత్రి చంద్రశేఖర్ విశిష్ట అతిథు లుగా విచ్చేసి డొక్కా సీతమ్మ సేవలను కొనియాడారు. డొక్కా భీమ వెంకట సత్య కామేశ్వరరావు డొక్కా సీతమ్మ ఐదవ తరం వారసులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లంకల గన్నవరం నుంచి ఆత్మీయ అతిథిగా విచ్చేశారు డొక్కా సీతమ్మ గౌరవప్రద మైన అవార్డు అమలాపురంకి చెందిన పచ్చిగోళ్ళ సుధా, పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి బీవీ హనుమంత రావు, పట్నాల రమణ ఎంపికయ్యి అతిధుల చేతుల మీదుగా మెమొంటోలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో బడే వాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బడే గోవిందరావు మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ మానికి రెడ్డి సత్యనారాయణ పలు అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులు పెంచండి : బి.జె.పి.



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ డా బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కొత్తపేట నియోజకవర్గ సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం గురువారం రావులపాలెం కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ అయినవేల్లి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణరాజు, జిల్లా బీజేపీ అధ్యక్షులు యళ్ల దొరబాబు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు సభ్యత్వ జిల్లా ప్రముకులు పాలూరి సత్యానందం పాల్గొన్నారు. ఈ సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశంలో కొత్తపేట అసెంబ్లీ లోని మండలాలలో సభ్యత్వ నమోదు పై మండల అధ్యక్షులు , మండల ప్రధాన కార్యదర్శులతో వేటుకూరి సూర్యనారాయణరాజు సమీక్ష జరిపి, ఇప్పటివరకు జరిగిన సభ్యత్వాల వివరాలను నమోదు చేసుకుని కార్యకర్తలకు, నాయకులకు మండలాలలో ప్రతీ పోలింగ్ బూత్‌లోను 400 మందికి తగ్గకుండా సభ్యత్వ నమోదు చెయ్యాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, రాష్ట్ర యువ మోర్చా కార్యదర్శి కాలబత్తుల చిన్నారి, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు మద్దంశెట్టి శ్రీనివాస్ రావు,రావులపాలెం మండల బీజేపీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి,ఆలమూరు మండల అధ్యక్షుడు నాగిరెడ్డి స్వామి, రాంబాబు, కోటిపల్లి సుబ్రహ్మణ్యం, కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో
## రతన్ టాటాకి శ్రద్ధాంజలి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం స్థానిక గడియార స్తంభం సెంటర్ లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వ కొలను తాతాజీ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపార వేత్త కష్ట కాలంలో వందలాది కోట్ల రూపాయలు విరాళాల ఇచ్చి ఎంతో మందికి సాయం చేసి తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న రతన్ టాటా ఆత్మ కి శాంతి చేకూరాలని.. ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రతినిధులు... వ్యాపారుస్తులు పాల్గొన్నారు.

### నీటి వినియోగదారుల సంఘాల
## ఎన్నికలకు తగిన జాగ్రత్తలు



**జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అక్టోబర్ 10, 2024 నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను సజావుగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమలాపురం కలెక్టరేట్లో నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఇరిగేషన్ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి వినియోగదారుల సంఘాల ద్వారా సాగునీటిని రైతులకు సజావుగా సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి.. అక్టోబర్ 16 నుండి నవంబర్ 24 వరకు 40 రోజుల కాలవ్యవధిలో నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు పూర్తి చేయాలని నిర్ణయించిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి గోదావరి మధ్య డెల్టా ప్రాజెక్టు కమిటీ లో 9 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు 56 నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయని.. గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీలో 8 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉండగా .. 5 మాత్రమే కోనసీమ జిల్లా పరిధిలోకి వస్తాయని.. 32 నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయని.. వీటన్నిటికీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఒక్కొక్క నీటి వినియోగదారుల సంఘంలో 12 టెరిటోరియల్ నియోజకవర్గాలు(టి సి) (టెరిటోరియల్ కాన్స్టిఎన్సి)ఉంటాయని.. ఒక్కొక్క టెరిటోరియల్ కాన్స్టెన్సీలో 600 నుంచి 700 ఎకరాల ఆయకట్టు ఉంటుందని తెలిపారు. టైం లైన్ వారీగా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు చేపట్టవలసిన చర్యలను అధికారులకు వివరించారు. అక్టోబర్ 16న నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవుతుందన్నారు. అక్టోబర్ 26 న టి సి ల వివరాలను ఇరిగేషన్ అధికారులు ప్రచురించాలన్నారు. 29 న తుది టీసీల వివరాలను ప్రచురించాలన్నారు. నవంబర్ 5వ తేదీన టీసీలలో ఓటర్ల జాబితా అని రెవెన్యూ అధికారులు తయారు చేయాలన్నారు. నవంబర్ 8న తుది ఓటరు జాబితా ప్రచురించాలన్నారు. నవంబర్ 15న నీటి టెరిటోరియల్ నియోజకవర్గాలకు,వినియోగదారుల సంఘాలకు , డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ప్రాజెక్ట్ కమిటీలకు ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. నవంబర్ 18న టీసీలకు, నీటి వినియోగదారుల సంఘాలకు 21న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 24న ప్రాజెక్ట్ కమిటీలకు రెవెన్యూ , ఇరిగేషన్ అధికారుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టెరిటోరియల్ నియోజకవర్గాలలో భూమి కలిగిన రైతులను ఓటర్లుగా నమోదు చేసే బాధ్యత రెవెన్యూ అధికారులదే అని తెలిపారు. రెండు లేదా అంతకంటే ఎక్కువ టెరిటోరియల్ నియోజకవర్గాలలో భూములు కలిగిన వ్యక్తులకు ఏ టెరిటోరియల్ నియోజకవర్గంలో అయితే అధికంగా భూమి ఉందో ఆ నియోజకవర్గంలో మాత్రమే ఓటు హక్కు కల్పించాలని స్పష్టం చేశారు. సిసిఆర్సి కార్డులు కలిగిన కౌలు రైతులకు కూడా ఓటు హక్కు కల్పించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులకు ఎటువంటి నీటి పన్నుల బకాయిలు ఉండకూడదని పేర్కొన్నారు. కొన్ని టీసీలలో పట్టణీకరణ కారణంగా తక్కువ సంఖ్యలో రైతులు ఉన్నారని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చిన నేపథ్యంలో సంబంధిత టీసీల లోని రైతులను సమీప టిసీలలోకి మార్చే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు పరస్పరం సహకరించుకుంటూ సాగు నీటి సంఘాలకు సజావుగా ఎన్నికల ను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారులు కే మాధవి, శ్రీకర్, ఖతీబ్ కౌసర్ బానో, ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శరన్నవరాత్రులలో 8వరోజుకు చేరిన
## ఆదిత్య ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల సేవలు

**- వాలంటర్ల సేవలను అభినందించిన దేవిచౌక్ కమిటి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు శరన్నవ రాత్రి ఉత్సవాలలో వివిధ సేవలు చేయడం విదితమే.గురువారం ఆలయ ఉత్సవ్ కమిటీ అధ్యక్షులు బత్తుల రాజ రాజేశ్వరరావు ఉద యం నుండీ మధ్యాహ్నం వరకూ 40 మంది, మధ్యాహ్నం నుండీ రాత్రి 8 గంటల వరకూ 40 మంది చేసిన వివిధ సేవలకు సంతృప్తి వ్యక్తం చేసి ఆదిత్య వాలంటీర్లను ప్రశంసించారు. తమ సేవలతో వివిధ పూజలు జరిపించు కుంటున్న సందర్భంగా భక్తులకు సహాయ సహకారాలు అందించడంతో పాటు నిర్విరామంగా అనేక సేవలు చేశారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్ .పి.గంగిరెడ్డి ఆశీస్సులతో, ఎన్.ఎస్. ఎస్.పి. ఓ.డా. జి.వి. ఎస్.నాగేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పి.ఓ.లు పి. సాయి, కె.మహేశ్వరి మరియు డా.బి హెచ్.వి.రమాదేవిలు సహకరించారు.

## లారీ ఇసుక రూ.36వేలు..

**- అర్ధాకలితో అలమటిస్తున్న కార్మిక కుటుంబాలు - దుసర్లపూడి రమణ రాజు**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రూ.15 వేలకు లభించిన 6యూనిట్ల లారీ ఇసుక ధర రూ.36వేలకు మించడం వలన అధిక ఆర్థిక భారంతో గృహ నిర్మాణపనులు వాయిదాపడుతున్నా యని ఫలితంగా ఉదయం 6నుండి 9వరకు రోడ్ల మీద పనుల కోసం పడిగాపు లు పడుతున్న దుస్థితి వుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. పేరుకు ఉచితఇసుక అయినా ట్రావెలింగ్ లోడింగ్ చార్జీలు అన్నీ కలిపి గంపెడవుతున్న అధిక రేట్ల ఇసుక అమ్మ కాల వలన యజమాను లు కాంట్రాక్టర్లు నిర్మా ణం పనులు చేపట్టేందు కు గతంవలె ముందుకు రావడం లేదన్నారు. మేస్త్రీకి రూ.900 కూలీ కి రూ.800 వంతున రోజు కూలీ వున్నప్పటికీ చిల్లర మార్కెట్లో నూరు శాతం పెరిగిన నిత్యావసరాల ధరల వలన కూలీ రేట్లు మరో వంద పెంచాలన్న డిమాండ్ వున్నప్పటికీ ప్రస్తుతం నెలకు 10 రోజుల పని కూడా దొరకడం లేదన్నారు. 7 నెలలుగా భవన నిర్మాణ కార్మికులు తాపీ మేస్త్రీలు పనులు లేక విలవిల్లాడుతున్న దుస్థితితో కాకినాడ నగరంలోని పలు కుటుంబాల్లో అర్ధాకలితో పస్తులుంటున్న అగచాట్లున్నా యన్నారు. ఇసుక సక్రమంగా సరఫరా కాగలిగితే నిర్మాణ రంగం పనులు పెరు గుతాయని కార్మికుల వెతలు తీర్చగలుగు తాయన్నారు. లేకుంటే అన్ని రంగాల మీద ప్రభావం చూపి ఆర్థిక మాంద్యంతో అశాంతి ఎదుర్కోవాల్సిన దుస్థితి తప్పదన్నారు.

# లోక కల్యాణం విజయదశమి పరమార్ధం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దసరా హిందువుల ముఖ్యమైన పండుగని, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి, శ్రద్ధలతో దేవీ నవరాత్రుల వేడుకలను నిర్వహిస్తారు. పదవ రోజున కడపటి ఉత్సవంతో విజయ దశమి కలపి దసరా అంటారని కాకినాడ జిల్లా జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు పేర్కొన్నారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతి దేవికి తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారని ఆయన వెల్లడించారు. పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామం పల్లపు వీధిలో దేవీ నవరాత్రుల వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ విజయ దుర్గ అంబికా పీఠం కనక దుర్గమ్మను గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు జ్యోతుల దర్శించు కున్నారు. దర్శనం అనంతరం శ్రీ విజయ దుర్గ అంబికా పీఠం కమిటి ఏర్పాటు చేసిన మహాన్నదాన కార్యక్రమంలో అన్న ప్రసాదాన్ని జ్యోతుల స్వీకరించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ... ముఖ్యంగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారని చెప్పారు. బొమ్మల కొలువు పెట్టడం ఒక ఆనవాయితీ. ఆలయాలలో అమ్మవారికి ఒక్కోరోజు ఒక్కో అలంకారం చేస్తారు. తెలుగు ప్రజలు దసరాని పది రోజులు జరుపుకుంటారు. ముందు నవరాత్రులు దుర్గ పూజ ఉంటుంది. తెలంగాణాలో ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుంచి నవమి వరకు బతుకమ్మ ఆడుతారు అన్నారు. మన భారత దేశ హిందూ వేద వేదాంగాల సంస్కృతి, సంప్రదాయాల పురాణ వాఙ్మయం ప్రకారం దేవీ నవరాత్రి ఉత్సవాలు చెడు పైన మంచి సాధించిన విజయానికి నిదర్శనం అన్నారు. మన సమాజ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అనేదే మన ఈ విజయ దశమి వేడుకల పరమార్ధమని తెలిపారు. విజయ దశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భాన రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా న 10వ రోజున ప్రజలంతా సంతోషముతో పండగ జరుపుకున్నారు, అదే విజయ దశమి అని శ్రీనివాస్ వివరించారు. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారత దేశంలో హెచ్చుగా ఉంటుంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంస్థాగత స్థాయిలో అధికారికంగా జరుపుకునే ఆరు పండుగలలో ఇది ఒకటి. ఇతర ఐదు పండుగలు హిందూ సామ్రాజ్య దినోత్సవం, మకర సంక్రాంతి, ఉగాది, గురుపూర్ణిమ, రక్షాబంధన్ మహోత్సవాలు ఉన్నాయని కాకినాడ జిల్లా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటి చైర్మన్ శాఖ నాగేశ్వరరావు టనాగు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటి మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, జనసేన నాయకులు యింటి వీరబాబు, కొప్పుల చక్రధర్, యింటి బుజ్జి, వెలుగుల లక్ష్మణ్, జీలకర్రకాపు, మేడిబోయిన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులకు వరుసగా సెలవులు




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** శరన్నవరాత్రులు ప్రారంభమైనాయి. దేశవ్యాప్తంగా దసరా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆ క్రమంలో గురువారం నుంచి అంటే.. అక్టోబర్ 10వ తేదీ నుండి వరుసగా దసరా వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సెలవులు ప్రకటించింది. అయితే ఈ ఏడాది విజయ దశమి.. శనివారం వచ్చింది. అంటే దసరా పండగ రెండో శనివారం వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఆ మరునాడు ఆదివారం కావడం తో.. అక్టోబర్ 10, 11 తేదీలు ఎప్పటిలాగే బ్యాంకుల కు సెలవులు వచ్చాయి. కానీ వివిధ రాష్ట్రాల్లోని మరికొన్ని బ్యాంకులకు మాత్రం.. వరుసగా నాలుగు రోజులు సెలవులు ఇస్తున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. అవి ఎక్కడంటే.. ఈశాన్య రాష్ట్రాలు త్రిపుర, అసోం, బెంగాల్‌లలో అన్ని బ్యాంకులకు వరుసగా అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలు సెలవులు ఇచ్చింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లోని మరొకటి సిక్కిం. ఈ రాష్ట్రంలో సైతం వరుసగా నాలుగు రోజులు సెలవులు వచ్చాయి. అవి అక్టోబ ర్ 11, 12, 13, 14 తేదీలలో బ్యాంకులకు సెలవులు ఇచ్చింది. అక్టోబర్ 10వ తేదీ.. మహా సప్తమి. దీంతో త్రిపుర, అసోం, నాగాలాండ్, పశ్చిమ బెంగాల్ ల్లోని అన్ని బ్యాంకులకు సెలవు అని ఆర్‌బీఐ వెల్లడించింది. ఇక అక్టోబర్ 11వ తేదీ దసరా. ఈ నేపథ్యంలో పైన పేర్కొన్న రాష్ట్రాలతోపాటు కర్ణాటక, ఒడిశా, తమిళనాడు, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, బిహార్, జార?ండ్, మేఘాలయాల్లోని అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులకు సెలవు అని ఆర్‌బీఐ తెలిపింది. ఇక దేశవ్యాప్తంగా అక్టోబర్ ఒక్క మాసంలో బ్యాంకులకు 15 రోజులు సెలవులొచ్చాయి. రెండు, నాలుగు శనివారాలు, అన్ని ఆదివారాలతోపాటు దసరా సెలవులు కలుపుకుని బ్యాంకులకు సెలవులు వచ్చాయని ఆర్‌బీఐ వివరిం చింది. ఈ ఏడాది అక్టోబర్ మాసంలో గాంధీ జయంతితో ప్రారంభమైన సెలవులు.. దీపావళి పండగ సెలవుతో ముగియనుంది.

# విలేకరిపై దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం పోచవరం గ్రామానికి చెందిన జ్యోతి పత్రిక రిపోర్టర్ విలేకరి అయినా రసూల్ పై అదే గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఒక వార్త రాసిన క్రమంలో అతని ఇంటిపై దాడికి పాల్పడినట్టు అలాగే ఇంట్లోకి ప్రవేశించి



మరణ ఆయుధాలతో అ కుటుంబ సభ్యులందరినీ భయభ్రాంతులకు గురి చేసిన నేపథ్యంలో దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకునే విధంగా చింతూరు డివిజన్ కూనవరం మండలం మన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

# కాకినాడ ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డిఎమ్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ డిపోలో డయల్ యువర్ డియం కార్యక్రమం జరిగి నది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎంవి మనోహర్ ప్రయాణికుల సమస్యలు తెలుసుకున్నారు. కాకినాడకు చెందిన ప్రసాద్ మరియు రామకృష్ణ పందురు జంక్షన్ వద్ద ఉన్న కేంద్రీయ విద్యా లయం దగ్గర బస్సులు ఆపుట లేదని ఫిర్యాదు చేసి యున్నారు.కాకినాడకు చెందిన మోహన్ కాకినాడ నుండి రాజమండ్రి ఎయిర్ పోర్ట్ కు బస్సులు నడప వలసిందిగా కోరినారు.కాకినాడకు చెందిన సుబ్బారావు జమున నగర్ కాలనీ వద్ద బస్సులు ఆపుట లేదని ఫిర్యాదు చేసినారు. ఫిర్యాదులపై సాధ్యా సాధ్యాలను పరిశీలించి తగు చర్య తీసుకుంటామని డిపో మేనేజర్ ఎంవి మనోహర్ తెలిపారు. ఇంకా పలువురు ప్రయాణికులు సమస్యలు డిఎమ్ దృష్టికి తీసుకువచ్చారు.

# విజయవంతమైన కోయ బాల సాహిత్య కార్యశాల



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** గత 5 రోజులుగా చింతూరు మండలంలోని రామన్నపాలెం గ్రామం లో నిర్వహించిన కోయబాల సాహిత్య కార్యాశాల విజయవంతం అయింది. పిల్లల కోసం పెద్దలు రాయడమనేది తర తరాలుగా వస్తున్న సంప్రదాయం. ప్రపంచ వ్యాప్తంగా ఈ ఒరవడి కొనసాగుతూనే ఉంది. ఇక కోయ/ గోండీ విషయానికి వస్తే,పెద్దల కోసం- పెద్దలూ రాసేదీ తక్కువే. పిల్లల కోసం రాసే పెద్దలూ తక్కువే. కోయత్తోర్ బాట గత 20 ఏళ్లుగా ' కోయబాల సాహిత్య సృజన పై క్రృషి చేస్తున్నది.ఇప్పటి వరకు సాహిత్య సృజన లో యువత ను పాల్గొనే లా చేయడం తో సరిపెట్టుకోకుండా, మరొక అడుగు ముందుకు వేసింది కోయత్తోర్ బాట. ఈసారి 4 గ్రామాల పిల్లలనూ, ఇంకా చిర కాలంగా కోయబాల సాహిత్యం పై క్రుషి చేస్తున్న రచయితలను , ఒక చోటికి తీసుకు వచ్చి కార్యశాల నిర్వహించింది. కుంజవారి గూడెం, తెల్లం వారిగూడెం( వి.ఆర్. పురం మండలం) చూటూరు, రామన్నపాలెం (చింతూరు మండలం) గ్రామాలకు చెందిన పిల్లలు ఈ కార్యశాల లో పాల్గొన్నారు.పిల్లల ఉపయోగార్థం అనేక రకాల పుస్తకాలను సేకరించి, వాటిని పిల్లలకు పరిచయం చేశారు. ముందుతరం రచయితలు రాసిన పద్యాలనూ, పాటలనూ పాడి వినిపించారు. పిల్లలు రాసిన పద్యాల చూసి సీనియర్ రచయితలు ఆశ్చర్య పోయారు.. పిల్లలు పద్యాలతో బాటు,కథలూ,



పొడుపు కథలూ, పాటలూ రాసారు.ఈ కార్యశాలను అనేక మంది కోయ భాషాభిమానులు, ఆంధ్రా- తెలంగాణ ప్రాంత టీచర్లు, సాంస్కృతిక కార్యకర్తలు, కోయత్తోర్ బాట పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.ముగింపు సమావేశానికి పూనెం బాబూ రావు ఆధ్యక్షత వహించగా కార్యశాల సమన్వయకర్త గంగదేవు యాదయ్య కార్యశాల తీరు తెన్నులు వివరించారు. మిడియం రమణమ్మ అతిథులను వేదిక పైకి ఆహ్వానించారు. తెల్లం క్రిష్ణ,పాండు వందన సమర్పణ చేశారు.

# సూపర్ బజార్ ధరలు అందుబాటులో ఉంచాలి

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ సూపర్ మార్కెట్ రిటైల్ దుకాణంలో నిత్యవసర వస్తువుల ధరలు అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని ఆ బజార్ను అభివృద్ధి పథంలో పనిచేసేలా చొరవ తీసుకోవాలని సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణను 93 బీసీ



కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆదినారాయణను సూపర్ బజార్లోని ఆయన చాంబర్లో మాకిరెడ్డి ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలే చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా భాస్కర్ గణేష్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన సూపర్ బజార్ చైర్మన్గా ఆదినారాయణ చేపట్టడం తమకు చాలా సంతోషకరమన్నారు. బీసీ నాయకుడిగా ఉంటూ ఎన్నో ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొన్న ఆదినారాయణ అదే తరహాలో సేవలను సూపర్ బజార్కి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాలకు చెందిన నాయకులు ఎవిడి మెంటారావు, ఆవుపాటి ఉమాశంకర్, చిలుకు గంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన పథకంపై కమిషనర్ భావన సమీక్ష

## దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం....

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** సంప్రదాయ చేతి వృత్తిదారులను ప్రోత్సహించేందుకు గాను ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనపథకం ప్రయోజనం కోసం కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో నమోదైన దరఖాస్తుల పరిస్థితిపై కమిషనర్ భావన ఐఏఎస్ సమీ



క్షించారు. ఈ మేరకు గురువారం ఆ దరఖాస్తులకు సంబంధించి తీసుకున్న చర్యలను సంబంధిత యూపీఏ విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ చేతి వృత్తిదారుల నుంచి సుమారు 2748 దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, వార్డు వెల్ఫేర్, కార్యదర్శుల ద్వారా విచారణ జరిపించాలని సూచించారు. తద్వారా వృత్తి నైపుణ్య కళాకారులు, సంప్రదాయ కుటుంబ వృత్తిని గుర్తించి వాటిని ఆమోదించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తతపై అక్షర క్షిపణుల పరంపర 'పడమటీది నాటకం'

## మిరప మహేష్ కవితలపై మెట్టా నాగేశ్వరరావు సమీక్ష

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జరిగిందో, జరుగుతున్నదో కాలాన్ని వాస్తవికంగా చిత్రించేది కవిత్వం. ఊహాపేహల కవితలు,పొద్దుపుచ్చే పద్యాలు అంత పరపతి గలవేమీ కాదు. బాధితుల పక్షంగా బలంగా నిలబడ్డ కవిత్వం ఊరేగించ దగింది. మోస్తోన్న కన్నీటికి కారకుల్ని గుర్తించీ, వాళ్లను సామాజిక బోనులో నిలబెట్టగల ధైర్యం ఎపుడూ కవులకు కావాలి. పిరికికలాలు వినీవినబడనట్టు గొణుగుతాయి. బెబ్బులి గొంతుకలు పచ్చి నిజాలను గాండ్రిస్తాయి. మనుషుల్ని వెలిపెట్టి, ఊరికి ఆవలకు నెట్టి దుఃఖపెట్టే దోషులు దొరలైనా ఎండగట్టాలి. వాళ్ల దురాచారాలకు కుండ గొట్టాలి. ఇవన్నీ తెలియాలంటే "పడమటీది నాటకం" వినడానికి సిద్ధపడండి. "అవిటిచేతులతోనే/మట్టిని పిసుకుతున్నోళ్లం/వాకిలి లేని గుడిసెల్లోనే/ మసలుతున్నోళ్లం/ బొడ్డుతాడు రాలిపడ్డది మొదలు/కన్నీటికుండలను/మెడకు ముంతగానో/ముడ్డికి తాటాకులానో/మోసుకుంటునోళ్లం/మీకే కాదు ఈ మట్టికి కూడా/మేమంటే ఎరుసే/విరిసే పూలకే కాదు/పుట్టే నలుసుకు కూడా/వర్ణాలంటకట్టడం ఈ మట్టికలవాటే/ఇక మా కన్నీటి గునపాలతో/ఆ మట్టిగుండెల్లోనే/పాతాళం దాకా సమాధులు తవ్వి/అన్నింటికంటే ముందుగా కులంకళేబరాన్ని పాతేయ్యాలి/ పుణ్యదేశపునేల సరిపోతుందో లేదో మరి!?" మిరప మహేష్ మరుగుతోన్న సిరా. చల్లబడిన గొంతు కాదు. నలుదిక్కులకు సామాజిక వాస్తవాలను దండోరా వేసే గొంతుక. అతడి కవితలు నిప్పులా మండుతాయి. తప్పులు జేస్తోన్న జనానికి కాకలై అంటుతాయి. మూలాల్లోంచీ పదునుగా వ్యక్తీకరించబడ్డాడు. కాస్త వాడమనుషుల భాషను కవిత్వానికి ఎక్కించాడు. మిరపమహేష్ ది వాడకట్టు పదహారం. మాపిటి, యాలగడిసి, అల్లిపోవడం, ఒబ్బిడిగా, ఎరుసు, పుంజీల్ల కొద్దీ వంటి మాటలతో తనదైన బతుకుపదాలను మేళవించాడు. అస్తిత్వం, ఆత్మగౌరవాలను ప్రస్ఫుటంగా ప్రకటించాడు. ప్రతిఘటన చేతనాన్ని విప్లవపంథాగానూ ఆకాంక్షించాడు. తిరగబడ్డమే ప్రగతిఫలాలకు తోవంటున్నాడు. పోరాటమే శరణంటున్నాడు. "నీ ఒక్కడితో మొదలై /వందలు వేలు లక్షలుగా/ తెగిపడుతున్న పిడికిళ్లన్నీ/ప్రతీకారపుంతల్లో/ గడ్డకట్టని రక్తనదులై/పచ్చిపచ్చిగా పోటెత్తుతున్నాయి/ ఎరుపెక్కిన దారులనిండా/ఎడతెగని నీ కాలిగుర్తులు/ వెనకొచ్చే సమూహాలకీ/పోరుచుక్కై దారి చూపుతాయి/ చీకటున్నా కళ్లు మూసుకోని/ మిణుగురుల్లా/యుద్ధం ప్రకటించడమే ఇప్పటి కర్తవ్యం". సమకాలీనతను మిరప మహేష్ బాగా పట్టించు కున్నాడు. కుల వివక్ష వరకే ఆవేదన చెంది, ఆగిపోలేదు. తన జాతిని ఎలా డమ్మీలుగా చేస్తున్నారో నిలదీస్తూ ఉన్నాడు. రాజకీయ స్వరంగానూ గట్టిగానే వినబడు తున్నాడు. "ఇంతకీ మేమరమంటే/ మనువు ఛీకొట్టిన చిట్టచివరి చెండాలులం/ ఆ మను వారసులు తరాలుగా/ తొక్కి పట్టిన శూద్రులం/దోపిడీ వర్గాలు వాడుకునే మాల మాదిగలం/ నామినేషన్ మాది/డామినేషన్ వారిది/రిజర్వేషన్ కోటా మాది/ప్రసారం మాది ప్రసంగం వారిది/ఓటు మాది నోటు నాటు వారిది/గెలుపు పేరు మాది/ పదవీ పెత్తనం వారిది" స్వాతంత్ర్యం వచ్చి, డెబ్భై ఏళ్లు దాటినా, అంటరాని వారిగా, శూద్రులుగా, చెండాలురుగా వున్నామనీ వాపోయాడు. వార్డు మెంబరు, సర్పంచీ వంటి పదవులను కంటి తుడుపుగా ఇచ్చి, పెత్తనాన్ని బలిసినోళ్లే అనుభవిస్తూ ఉన్నారనీ నిజాన్ని నినదించాడు. అందుకే దళితులు,




బహుజనులు డమ్మీలు కాక డైనమైట్లుగా మారమంటున్నాడు. రాజ్యపాలన కోసం రొమ్ము విరిచి నిలబడ మంటున్నాడు. అలాగే "డోర్ డెలివరీ" లాంటి కవితల్లో దళితులపై దాడులను, హత్యాకాండలను ఖండించాడు. స్వజాతి నాయకులు హత్యా కాండలు జరిపే వాళ్ల మోచేతి నీళ్లు తాగడాన్నీ, విసిరేసిన ఎంగిలి మెతుకులు తినడాన్నీ ఎద్దేవా జేసాడు. ఆత్మగౌరవాన్ని చంపుకునే దళిత నాయకుల దిగజారుడు తనాన్ని ఈసడించుకున్నాడు. ఇంకా మణిపూర్లో స్త్రీలను నగ్నంగా నడి వీథుల్లో ఊరేగించడాన్ని సహించలేక "అగ్గివాన" అక్షరాల్ని కురిపించాడు." ఇప్పుడు బోసి మొలల చిత్రపటమే/ మువ్వన్నెల జెండాగా మారి/ రాజ్యాంగంపై నమ్మకంతో/ తడితడిగా తలవంచుకుని ఎగురుతోంది" అని రాజ్యాంగాన్ని భరోసాగా గుర్తు జేస్తున్నాడు. మానవ సంబంధాలను కొడవలి కొసగా వర్ణించాడు. దళిత మాతల కష్టాల కన్నీటి బతుకుల్ని పదాలలో బొమ్మ కట్టించాడు.

అయితే మిరప మహేష్ అక్షరాలు వాడకే పరిమితం కాదు. వస్తువుకి విస్తృతిని అద్దాడు. కలానికి విశ్వాన్ని అంటు గట్టాడు. దీన జగతికి విశ్వాసాన్ని రేపాడు. మిరప కవిత్వంలో మిరపకాయ తనం వుంది. ఘాటైన అక్షరాలు వున్నా యి. అది ధర్మాగ్రహమైన ఘాటే. అలాగే కళాత్మకతలో మంచి ప్రయత్నమూ వుంది. ఆలంకారిక శాస్త్రాన్ని వర్ణాల మధ్య నిపుణంగానే అద్దగలిగాడు. తన రెండవ అడుగులో మెరుగుదనం ప్రతిఫలించింది. గుర్తుండి పోయే పంక్తులెన్నో తనదైనవి రాసాడు. ఎటు నిలవడాలో అటు నిలిచాడు. సామరస్యతను విశాల హృదయంగా కోరుకుంటున్న విశ్వమానవుడు ఈ మిరప కవి. అతడి కళాత్మక కవితా పాదాలను కొన్ని పరిశీలించండి. "సెమటతో తడిచి పొరలుపొరలుగా/ తెల్లని ఉప్పుసారలు పట్టిన అమ్మ/ ఇప్పుడు ఓ సజీవ బతుకుమడి" "పనడు గడ్డిపరకలు/ అరతూముడు కుడితినీళ్లకోసం/ ఒళ్లు చీరి తట్లు తేలేలా/కొల్లాకర్ర దెబ్బలు తింటూ/సాల్లు తప్పక/నాగలికాడె మోస్తోన్న/జోడెద్దులను చూస్తుంటే/ పొద్దుటే సిలువ శ్రమయాత్ర/ కళ్లముందు కదలాడింది" "జైళ్లలా ఇళ్లన్నీ విశాలమే/ మనుషులే బాగా ఇరుకు/కరకు మాటలు/కంట్లో నలుసులై/ మెరుగుతున్నంతకాలం/ప్రాణాలు ఒంటరైపోతున్నాయి" మిరప మహేష్ దళితజీవితకవిత్వంలో శ్రమతనాన్నీ, వెట్టినీ రాయడంతో పాటు, అనేకసార్లు "రాజకీయం మాకు తగదా"? అనే ప్రశ్నల్ని సంధించాడు. చాలా కవితల్లో సూటిగా మాట్లాడ్డం మహేష్ ప్రత్యేకత.

వ్యంగ్యంగానూ కొన్ని ముగింపుల్ని కళశోభగా తీర్చిదిద్దాడు. అయితే మెటాఫర్ల మోజు అవసరం లేదనిపించింది. అలంకారాలో, భావ చిత్రాలో రాస్తేనే కవిత్వమనే వాదం వుంది. అది అపవాదన కూడా. గుల్జార్ లాంటి కవులలో సరళమైన అభివ్యక్తితో పాఠకుల్ని సంపాదించుకునే గుణం వుంది గదా. కళాత్మకత శిల్పాన్ని కుదుర్చు కోవడంలోనే చాలా వరకు దాగుంది. దళిత కవిత్వంలో పురాణ ప్రతీకలు, సౌందర్యాత్మకత, ధ్వని మెండుగా వుండాలి. సూటిదనపు వచనా నికి కొన్ని ఎదురుదాడు తుంటాయి. ఈ మిరప మహేష్ కవిత్వం దరిదాపు ఫలవంతమైన కవిత్వం. సామాజిక స్వరాన్ని నిజాయి తీగా, నిబద్ధంగా రాసాడు. ప్రశ్నించడం, నిశితంగా వర్తమానాన్ని పరిశీలించడం, తర్కించడం వంటి సల్లక్షణాలు మెండుగా వున్న ఈ కవికి అభినందనలు.

# నిరాశ్రయులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- ఘనంగా నిరాశ్రయుల దినోత్సవం.. - నిరాశ్రయులతో ర్యాలీ నిర్వహించిన స్వర్ణాంధ్ర
- ఉచిత వైద్య సేవలు మందుల పంపిణీ - నిరాశ్రయులకు దుస్తులు కాస్మెటిక్స్ నగదు పంపిణీ






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం కంబాలచెరువు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో గల పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నిర్వహణ స్వచ్ఛంద సేవా సంస్థ స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో ఉదయం నిరాశ్రయులకు అల్పాహారం, నూతన దుస్తులు, కాస్మెటిక్స్ నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు ఆధ్వర్యంలో బహుకరించారు. నగరపాలక సంస్థ విశ్రాంత వైద్యాధికారి డా.ఎం.వి ఆర్ మూర్తి, మరియు పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవ శిబిరం నిర్వహించి కావలసిన మందులు ఉచితంగా అందించారు. నగర పాలక సంస్థ మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో నిరాశ్రయుల కేంద్రం నిర్వహిస్తున్నట్లు రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో నిరాశ్రయ కేంద్రం సిబ్బందితో పాటు సుమారు 200 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. 200 మంది నిరాశ్రయు లకు కాస్మెటిక్స్ దుస్తులు మనిషికి 100 రూపాయలు చెప్పిన నగదును రాంబాబు అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ నిరాశ్రయ కేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరాశ్రయులకు సౌక ర్యాలు మరింతగా మెరుగు పరచాల్సిన అవసరం ఉందని రాంబాబు అభిప్రాయపడ్డారు. రాజమండ్రి నగరంలో సుమా రు 5 వేలకు పైబడి నిరాశ్రయులు తలదాచు కుంటున్నారన్నారు. వివిధ పనులు, అవసరరీత్యా నగరాలకు రావడం, ఉపా ధి, ఉద్యోగ అవకాశాలు లేక నిరాశ్ర యులు రోడ్డున పడుతు న్నారనీ రాంబాబు అన్నారు. నిరాశ్రయుల కోసం నగరంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ తరఫున ఉచిత అన్నదాన కార్యక్రమం గత 5 సంవత్సరా లుగా నిర్వహిస్తున్నామని, దీనితో పాటు దుస్తులు, కావలసిన దుప్పట్లు అందిస్తు న్నామన్నారు. ఈ సందర్భంగా 200 మంది వృద్ధులు, మహిళలు, నిరాశ్రయు లతో కలిపి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ డాక్టర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకర్ రావు జిల్లా అధ్యక్షులు బళ్ళ శ్రీనివాసరావు మహమ్మద్ ఖాన్,డాక్టర్ పి దేవానంద్ రమేష్ జానకి రామయ్య, చిన్ని, అనుప్ జైన్,పి.అలివేలు, నిరాశ్రయుల కేంద్రం మేనేజర్ ఎద్దు.హరి కృష్ణ, పి.మీరా కుమారి, ఐ.చంద్రశేఖర్, దివ్య, భరత్, వెంకటేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంతోనే పారదర్శకత

- గార్డ్స్ ఫర్ ఆర్.టి.ఐ అధ్వర్యంలో సహా చట్టం 19 వార్షికోత్సవ వేడుకలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి విజయకుమారి






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమాచార హక్కు చట్టంతోనే హక్కులు పొందవచ్చని హక్కులతో పాటు భాద్యతలు గుర్తించుకొని పనిచేయాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి కె.ఎస్ ఆర్ వి ఎస్ ఎన్ ఎల్ విజయకుమారి అన్నారు. గురువారం రాజమహేంద్రవరం స్టేట్ హెూమ్ లో గార్డ్స్ ఫర్ ఆర్.టి.ఐ అధ్వర్యంలో సమాచార హక్కు చట్టం వచ్చి 19 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కందుకూరి మహిళా స్టేట్ హెూంలో గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ అధ్వర్యంలో సహా చట్టం 19 వార్షికొత్యవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి కె.ఎస్ఆర్‌విఎస్ఎన్ ఎల్ విజయకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విజయకుమారి మాట్లాడుతూ సహా చట్టం ప్రతి ఒక్కరికి ఏంతో మేలు చేస్తుందన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వినియోగం వాళ్ళ ప్రభుత్వ పనితీరులో పాదదర్శకత పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తమ విధుల్లో జవాబుదారీతనం వహించిన కొంత మంది అంగన్ వాడీ వర్కర్లను గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ ప్రతి నిధులు సన్మానించారు. ఈ సందర్భంగా కొంతమూరు షణ్ముఖ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పామర్తి నాగరాజు అధ్యర్యంలో రాజమహేంద్రవరం కందుకూరి మహిళా స్టేట్ హెూంలో గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ అధ్యర్యంలో సహా చట్టం 19 వార్షికోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి విజయకుమారి చేతుల మీదుగా రాజమహేంద్రవరం రూరల్ భవానీపురంకు చెందిన విభిన్న ప్రతిభావంతుడు అయినా అరుగుల సాయికుమార్ కు వీల్ చెయిర్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ మెంటర్ బాబు సర్, విశ్రాంత ప్రత్యేక గౌరవ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ వెంపటి విశ్వనాధం,మహిళా కన్వీనర్ ఆకుల విజయభారతి, సీనియర్ న్యాయవాది, తోరాటి వసంత రావు, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి బిందు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పీఠాధిపతి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే బత్తుల

అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలి: ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం చిన్నకొండేపూడి గ్రామంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన అనంతరం మొట్ట మొదటి సారిగా మండ పురుషోత్తం శాస్త్రి పీఠాన్ని రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కుటుంబ సమేతంగా సందర్శించి అమ్మవారిని దర్శించి పీఠాధిపతి ఆశీస్సులు పొందారు. అనంతరం పీఠాధిపతి అయిన మండ పురుషోత్తం శాస్త్రి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణానికి కృషి చూపిన మహా మనిషి

శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మనిషి వ్యాపారంలో కూడ బెట్టడం కాదు కూడు పెట్టడం అంటూ భాష్యం చెప్పిన మహా ఋషి, నవ భారత నిర్మాణానికి కృషి చూపిన మహా మనిషి. ఉక్కు అంటే ఆయనే ఉప్పు అన్నా ఆయనే పరిశ్రమకు ప్రతిరూపం పరోపకారానికి ప్రతిబింబం. నిఖార్సయిన భారత రతనం ఖ్యాతి కలిగిన మహాపతాకం. ఇచ్చిన మాటకోసం తన అనురాగాన్ని త్యజించి, ఇచ్చిన మనసు కోసం ఆజన్మాంతం బ్రహ్మచారిగా జీవించి బహుశా ఎవ్వరూ గుర్తించని మరో భగ్న ప్రేమికుడు, మహా వంశంలో మరో మహారధుడు, మహా మహుల్లో మరో భీష్ముడు, భారత పారిశ్రామిక దిగ్గజం, ప్రపంచ వ్యాప్తంగా టాటా గ్రూప్ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి భారతీయ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు తోడ్పడిన వ్యక్తి, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో తనకు తానే సాటిగా అందరికీ ఆదర్శ ప్రయంగా నిలచిన సేవామూర్తి,పద్మవిభూషణ్ రతన్ టాటా మరణ వార్త భారత పారిశ్రామిక రంగానికి మాత్రమే కాకుండా, దేశానికి తీరని లోటు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వారికి ఘన నివాళులు అర్పించారు.

## నృత్య బాలికలను అభినందనలు

**చల్లపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** కళలను ప్రోత్సహించటంలో ఆర్యవైశ్య సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి మూలా నక్షత్రం సందర్భంగా చల్లపల్లిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని బుద్ధప్రసాద్ విజయలక్ష్మి దంపతులు, కుమార్తె అల్లుడు శీలం కృష్ణప్రభ అశ్విన్ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రములు, పసుపు కుంకుమలు సమర్పించారు. ఈ సందర్భంగా మెహెర్ నృత్య నికేతన్ బాలికలు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ఇసుక టెండర్లు గందరగోళం ప్రభుత్వానికి మచ్చ తీసుకొస్తుంది

- రొంగల శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నిన్న జరిగిన ఇసుక టెండర్లలో జాయింట్ కలెక్టర్ ఛాంబర్ కొంతమంది గుత్తేదారుల దౌర్జన్యాలకు అడ్డగా మారింది అని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇసుక కొరత రాకుండా చూసి భవన కార్మికుల కుటుంబాలను కాపాడాలి. అధికారులు నిబంధనలు పాటించాలి. జాయింట్ కలెక్టర్ ఛాంబర్ టెండర్ నిబంధనలు మరిచిపోయింది. 07.10.24న జిల్లాలో 17 ఇసుక రీచులలో ఇసుక మాన్యువల్ త్రవ్వకాలకి రాష్ట్ర ప్రభుత్వం ది.09.10.24న ముగింపుగా టెండర్లు పిలిచింది. రెండు రోజులు మాత్రమే సమయం ఇవ్వడం ద్వారా ఈ టెండర్ల ప్రక్రియలో ఉన్న లోపం ఏంటో తెలిసిపోతుంది. గత ప్రభుత్వంలో ఇసుక అక్రమాల్లో పాలు పంచుకున్న గుత్తేదారులు ఇప్పుడు టెండర్ల లో కూడా పాల్గొని గుత్తాధిపత్యం చెలాయించడం కనిపిస్తుంది. కొంతమంది గుత్తేదారులను జేసీ చాంబర్ లో కూర్చుని టెండర్లు వేయకుండా అడ్డుకోవడం కూడా అధికారుల పని తీరులో లోపం కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక పాలసీని ప్రవేశ పెట్టింది కానీ ఈ గుత్తేదారులను చూస్తుంటే ఆ లక్ష్యం నెరవేర్చకుండా ప్రభుత్వానికి మచ్చ తీసుకొస్తారు అనే విషయం అర్థం అవుతుంది. టెండర్లు పొందిన తర్వాత అక్రమ తరలింపులకు మాన్యువల్ త్రవ్వకాలు కాకుండా మిషన్ లోడింగ్లకు గుత్తేదారులు ఆలోచన చేస్తే ఖచ్చితంగా కట్టిన చర్యలు ఉంటాయని ఇసుక పాలసీ తెలియచేస్తుంది. అధికారులు ఈ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి. జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో కూర్చుని టెండర్లు వేయడానికి వచ్చిన వారిపై టెండర్లు వేయకుండా అడ్డుకుంటుంటే కలెక్టర్ చైర్మన్గా ఎస్పీ జాయింట్ కలెక్టర్ ఆర్డీవో వీరంతా సభ్యులుగా ఉన్న డి ఎల్ ఎస్ ఏ ఏమి చేస్తుంది అని ప్రశ్నిస్తున్నాను. ఈ వాతావరణం కూటమి ప్రభుత్వానికి మచ్చ తీసుకొస్తుంది. అధికారులు గత ప్రభుత్వ లక్షణాలు వదులుకోవాలి. కేవలం సీనరేజీ రవాణా ఖర్చులతో ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యానికి ఈ చర్యలు తూట్లు పొడుస్తాయి. టెండర్ల సమయంలో అధికారులు ఈ విధంగా ఉంటే భవిష్యత్ లో ఇసుక నిబంధనలు ఏ విధంగా అమలు చేస్తారు? అని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్లకు సమయం పొడిగించి అక్రమాలు అరికట్టాలి అని అధికారులను కోరారు. గత ప్రభుత్వ అనునాయులు ఈ మంచి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే పనిలో వున్నారని కూటమి నాయకులు అప్రమత్తంగా ఉండాలి అన్నారు.

## లోకా మల్లేశ్వరరావుకు మహాత్మాగాంధీ శాంతి సేవరత్న జాతీయ అవార్డు అందజేత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం హౌసింగ్ బోర్డు కాలనీ గ్రామానికి చెందిన లోకా మల్లేశ్వరరావుకు మహాత్మాగాంధీ శాంతి సేవరత్న జాతీయ అవార్డు లభించింది.మనం ఫౌండేషన్ వారు నిర్వహించిన జాతీయ అవార్డులలో భాగంగా హైదరాబాద్లోని సిటీ కల్చర్ల సెంటర్లో మహాత్మా గాంధీ శాంతి సేవరత్న జాతీయ అవార్డును డాక్టర్ చక్రవర్తి , మాజీ కేంద్ర మంత్రి సముద్రల వేణుగోపాల చారి ఇతర ప్రముఖులు చేతులు మీదగా ఇవ్వడం జరిగింది. నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు చేస్తున్నందున ఈ అవార్డు లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్, కాళ్ళురి కృష్ణ మెహన్, కుందేటి వెంకట రమణ, మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి,డాక్టర్ భావని శంకర్, వివిధ రాష్ట్రాల స్వఛంధ సంస్థలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ ఆశ్రమానికి పునర్వైభవం తీసుకొస్తా : ఎమ్మెల్యే బత్తుల

100 సంవత్సరాల వేడుక ఘనంగా నిర్వహిస్తాం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం సీతానగరంలో 1924 లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వతంత్ర సమరయోధులు శిక్షణ తరగతులు ఇవ్వటానికి డాక్టర్ బ్రహ్మ జోషుల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌతమి సత్యాగ్రహ ఆశ్రమానికి 1929 మరియు 1933 లో రెండు సార్లు మహాత్మా గాంధీ,కస్తూరిబాయ్ కలిసి ఆశ్రమానికి విచ్చేసి బస చేయడంతో ఈ ఆశ్రమానికి కస్తూరి గాంధీ ఆశ్రమంగా పేరు మార్చడం జరిగింది. అంతటి చరిత్ర గల ఈ ఆశ్రమానికి యాజమాన్య ప్రత్యేక ఆహ్వానం మేరకు రాజానగరం నియోజకవర్గ శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి, బత్తుల వందనాంబిక నేడు ఆశ్రమాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఆశ్రమం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్న సందర్భంగా కస్తూరి గాంధీ ఆశ్రమానికి పూర్వవైభవం తీసుకురావాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి ఆశ్రమ నిర్వాహకులు విన్నవించుకోగా ఈ విషయమై ఖచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పునర్వైభవం తీసుకువస్తానని మాట ఇవ్వడం జరిగింది.అలాగే 100 సంవత్సరాల వేడుక అత్యంత ఘనంగా నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యతతో యూనియన్ బలోపేతానికి కలిసి పని చేయాలి

- శ్రీవిఘ్నేశ్వర బోర్డు సెంట్రింగ్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సమావేశం
- ఈ శ్రమ్ కార్డు,పోస్టల్ ఇన్సూరెన్స్ సభ్యులు నమోదు - బొజ్జ రామకృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీవిఘ్నేశ్వర బోర్డు సెంట్రింగ్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డు మార్కెట్ యార్డు వద్ద గురువారం ఉదయం బోర్డు సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుంకర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సెంట్రింగ్ వర్కర్స్ అత్యంత ప్రమాదంలో ఉన్న కారణంగా వర్కర్స్ అందర్నీ కూడా భవన నిర్మాణ కార్మిక శాఖలో ప్రతి సభ్యులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించడం జరిగింది. సుమారుగా 100 మందికి చేయించడం కోవడం జరిగింది. అనంతరం ఈ శ్రమ్ కార్డు గాని పోస్టల్ ఇన్సూరెన్స్ వారిచే అధిక సంఖ్యలో నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మీసాల గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు ప్రతి ఒక్కరిని పేరు పేరునా అభినందిస్తూ అలాగే కార్మిక శాఖ డిపార్ట్మెంట్ నుంచి ఏ ఎల్ ఓ వన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనీమా,నెంబర్ మూడు సర్కిల్ ప్రకాష్, నెంబర్ ఫోర్ సర్కిల్ లలిత, గుమస్తా వందనాలు జీవన్ అలాగే మాకు ఎంతగానో సహకరించి నటువంటి పోస్టల్ డిపార్ట్మెంట్ వారు ఎం.రాజేంద్రనాయుడు సీనియర్ మేనేజర్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ మరియు పోస్టల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి యూనియన్ నందు కూడా ప్రతి వర్కర్‌కి మేలు జరిగే విధంగా మనం అందరం కలిసికట్టుగా పని చేయాలని ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా గాని యూనియన్ పరంగా గాని అందరికీ మేలు చేసే విధంగా కార్యక్రమాలు చేయాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జవాద్ రాంబాబు, గౌరవ సలహాదారులు తాటిపూడి వినాయక రావు, ప్రెసిడెంట్ సుంకర వెంకటేశ్వర, సెక్రెటరీ మీసాల గణేష్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ పాలవలస ఉమా మహేశ్వర, కోశాధికారి దేవన రాజా, జాయింట్ సెక్రెటరీ గుమ్మడి సూరిబాబు కమిటీ మెంబర్ ఓఎల్ ప్రకాష్, కమిటీ మెంబర్ ముమ్మిడి వరపు శ్రీనివాస్,లాలం రమణ మరియు సెంట్రింగ్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బత్తుల ఆధ్వర్యంలో మహాగౌరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** శరనవరాత్రుల్లో భాగంగా గురువారం 8వ రోజు అమ్మవారు "మహాగౌరీ" అమ్మగా భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం బత్తుల దంపతులు నియోజకవర్గంలోని కోరుకొండ రాజానగరం సీతానగరం మండలాల్లోని పలు గ్రామాల్లో గ్రామస్తుల కోరిక మేరకు అమ్మవారిని దర్శించుకుని బత్తుల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల దంపతులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రాజానగరం నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో వారి అభిష్టాలు సిద్ధించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం పలు గ్రామాల్లో ఆలయ కమిటీ సభ్యులు బత్తుల దంపతులను ఘనంగా సత్కరించారు. బుల్లెద్దుపాలెం, సీతానగరం తదితరు గ్రామాల్లో బత్తుల దంపతులకు వేదపండితుల ఆశీర్వచనంతో ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, జనసైనికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

